ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 23, మే 2023 16 పేజీలు

## ఫిర్యాదులను విచారణ జరిపి పరిష్కరించాలి

-పోలీస్ కమిషనర్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్



16లో..

### పాపపు సొమ్ము చూసుకుని

# విర్రవీగొద్దు



## నీ డబ్బు ఖమ్మం ప్రజలకు ఎడమకాలి చెప్పుతో సమానం

- ఖమ్మం జిల్లా రాజకీయాల్లో నువ్వో బచ్చా
- నీ పాత పాపాల లెక్కలన్నీ విజిలెన్స్ రిపోర్ట్‌లో ఉన్నాయ్
- నమ్మి వచ్చిన నాయకుల గొంతుకోసిన చరిత్ర నీది
- నీ కన్నా ముందు నేనే చెబుతున్నా..
- నీవు కాంగ్రెస్‌లోకే పోతున్నావ్..
- పొంగులేటిపై నిప్పులు చెరిగిన మంత్రి పువ్వాడ

వివరాలు 2లో..

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

పాపపు సొమ్ము పోగేసుకొని ఆర్థిక అరాచకవాదిగా మారిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్నాడని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. నీ డబ్బు ఖమ్మం ప్రజలకు ఎడమ కాలి చెప్పుతో సమానమని దుయ్యబట్టారు. కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో భాగంగా సోమవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. పొంగులేటి టార్గెట్‌గా నిప్పులు చెరిగారు. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో నువ్వో బచ్చావని.. నీ పిట్టల దొర వేషాలు ఇక్కడ నడవవని అన్నారు. ఏ పార్టీలోకి వెళ్లాలా అని తికమకపడ్డ నీవు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నావ్.. నీ కన్నా ముందే నేనే చెప్పేస్తున్నానంటూ జోష్యం చెప్పారు.



2లో..

# అందరూ.. దొంగలే...

కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త:

"యథేచ్ఛగా బహుళ అంతస్తు నిర్మాణం జరుగుతోంది... అసలు ల్యాండ్ కన్వర్షన్ కాకపోయినా అనుమతులు ఇవ్వకపోయినా... నిర్మాణాలు చేస్తున్నారు... దీనిపై యాక్షన్ తీసుకోండి..." అంటూ ప్రజలు వేడుకుంటుంటే అధికారులు మాత్రమే తమ పరిధిలోనికి రాదని ఎవరికి వారు ఇతర శాఖలపై నెపం వేస్తూ తప్పించుకుంటున్నారు... అసలు రెవెన్యూ, మున్సిపాలిటీ, వ్యవసాయశాఖ ఇలా అన్నిశాఖల అధికారులు మాది కాదంటే మాది కాదు అంటూ ఎవరూ ఈ విచారణకు ముందుకు రావడం లేదు. అంటూ అన్నిశాఖల అధికారులకు సదరు నిర్మాణ దారులు భారీగానే ముడుపులు ఇచ్చి ఉంటారని, అందుకే విచారణ చేయడంలో జాప్యం చేస్తున్నారని, ఇలా కొన్ని రోజులు తప్పించి ఆ విషయం కూడా మరుగున పడేలా చేస్తారేమో అంటూ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

- విచారణలో జాప్యం వహిస్తున్న అధికారులు
- ఎవరికి వారు తమకు సంబంధం లేదంటూ తప్పించుకుంటున్న వైనం
- ఇక బాధ్యత ఏ శాఖది... ఈ భవనం ఎవరి పరిధిలోకి వస్తుంది...
- అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు



16లో..

## రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలోనే జర్నలిస్టులకు ..

# ఇళ్ల పట్టాల పంపిణీ

- సంకల్పం నాది.. సహకారం కేసీఆర్‌ది
- జర్నలిస్టులకు ప్రత్యేక కోటా కింద గృహలక్ష్మీ పథకం
- జర్నలిస్టుల ఆత్మీయ అభినందన సభలో మంత్రి పువ్వాడ

## 12 రాష్ట్రాలు ట్రై సైకిల్ యాత్రతో చుట్టేసాడు..

-నర్సాపురంలోని చిన్నఅరుణాచల క్షేత్రం,పర్ణశాలను సందర్శించిన విజయ్‌గోపాలకృష్ణ

## నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ కొరియర్లు, మిలీషియా సభ్యుల అరెస్టు

- భారీగా స్వాధీనం చేసుకున్న పేలుడు సామాగ్రి
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్



2లో..

# అందరూ దొంగలే...

(మొదటి పేజీ తరువాయి..)

అసలు అధికారులే ఎలాంటి లంచాలు తీసుకోకపోయి ఉంటే విచారణన ఎందుకు ఆలస్యం చేస్తారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏ శాఖకు సంబంధం లేదంటే మరీ ఎవరు దీన్ని పట్టించుకుంటారు... అలా అయితే రేపటి నుంచి ఏ స్థలంలో అయినా యధేచ్ఛగా నిర్మాణాలు జరిపినా అధికారులు ఇలానే మౌనం వహించాలని... అడ్డుకోవడానికి కూడా రావొద్దని... అప్పుడే అధికారులు నిబద్దతతో పనిచేస్తున్నారని తామంతా భావిస్తామంటూ అధికారులు చెప్తున్నారు..

'బడా బాబుల బహుళ అంతస్తులు' అనే శీర్షిక వార్తా పత్రికలో ప్రచురితం అయిన విషయం పాఠకులకు విధితమే. అయితే ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి నివేదిక అందించాలని కొత్తగూడెం ఆర్డీవో సదరు తహసీల్దార్‌ను ఆదేశించారు. అయితే సదరు తహసీల్దార్ ఇది తమ పరిధిలోనిది కాదని, వ్యవసాయశాఖకు చెందిందని ఆయన సదరు వ్యవసాయ అధికారికి లెటర్ పెట్టారు... ఇలా ఎవరికి వారు తప్పించుకునే ప్రయత్నాలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోనిది కదా అని సదరు మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కోరితే... ఇది తమకు సంబంధం లేదని, అధికారులు అనుమతులు ఇచ్చారు కదా అని తాము కూడా గమ్మున ఉన్నామనే విధంగా సమాధానం ఇవ్వడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది... ఇలా సంబంధిత శాఖల వారు సమాధానాలు ఇస్తుంటే నిజాలు బయటికి వచ్చేదెలా... అక్రమ కట్టడాలు, ఆక్రమణలు, భూ కబ్జాలకు చెక్ పెట్టేదెవరు అంటూ ప్రజలు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న భూమికి ల్యాండ్ కన్వర్షన్ కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. అయితే 2018 నుంచి ఇప్పటి వరకు సదరు భూమికి సంబంధించి యజమాని పేరున రైతుబంధు జమ అవుతోంది. ఇదెలా సాధ్యం... అసలు ఎక్కడ ఏం జరిగిందనే విషయాలనే ఆరా తీయాల్సిన అధికారులు గమ్మున ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ సొమ్ము బూడిదలో పోసిన పన్నీరవుతున్నా అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లుగా ఉంటున్నారు. అసలు ప్రభుత్వ ఉద్యోగం ఎందుకు... ఇలాంటి వారికి ఉన్నతస్థాయిలో అధికార హోదాలు ఎందుకు... ఇలా ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడానికా... లేదా ప్రభుత్వ ఆస్తులను ఆక్రమార్కులకు అప్పగించడానికా అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. సదరు నిర్మాణ కంపెనీ అధినేత ఐరన్ విషయంలో కూడా జీరోదందా చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా 1/70 యాక్టులో ఉన్న భూమిలో బహుళ అంతస్తులు నిర్మిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు.

**- విచారణలో జాప్యం వహిస్తున్న అధికారులు**

బహుళ అంతస్తుల నిర్మాణంలో అనుమతులు ఉన్నాయా లేవా... ల్యాండ్ కన్వర్షన్ అయిందా లేదా అనే విషయాలను విచారణ జరిపి నివేదికను అందించాల్సిన అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారంటూ పట్టణ ప్రజలు అధికారుల తీరును ఎండగడుతున్నారు. వేలు, లక్షల్లో జీతాలు తీసుకుంటూ అక్రమార్కులు ఇచ్చే లంచాలకు అలవాటు పడి తమ పవిత్రమైన వృత్తికి ద్రోహం చేస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏదో హడావుడిగా విచారణ చేపట్టినట్లు నానా హంగామా చేసిన అధికారులు ఇప్పుడెందుకు విచారణను ఇంత స్లో చేశారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతా తమ చేతిలో పనే... విచారణను కరెక్టుగా చేస్తే అసలు పాత్రధారులు, సూత్రధారుల జాబితాలో తమ పేర్లు కూడా ఉంటాయేమోనని భయంతోనే విచారణకు ముందుకు రావడం లేదనేది జగమెరిగిన సత్యం అంటూ ప్రజలు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. అసలు ఈ విషయంలో ఏ శాఖ పూర్తి బాధ్యత వహించి విచారణ జరిపి నివేదిక అందజేస్తుందో... అనుమతులు లేని కట్టడాల నిర్మాణాలు మధ్యలోనే ఆగుతాయా... లేదా అధికారుల అండదండలతో పుష్కలంగా నిర్మాణాలు జరుగుతాయా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో ప్రధాన రహదారిలో ప్రముఖ షాపింగ్ మాల్స్‌ను ఆనుకొని చెరువు పక్కన ఇదే కంపెనీ యాజమాన్యం అపార్ట్‌మెంట్‌ను నిర్మించారు. చెరువు పక్కన అసలు ఎలాంటి ఇళ్ల నిర్మాణాలు చేయకూడదనే నిబంధన ఉన్నా అధికారులకు డబ్బులు యరగా చూపించి కట్టినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు రేపటి శీర్షికలో అందుబాటులోకి రానున్నాయి.



# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

**-91 మందికి గాను రూ.91.10లక్షలు పంపిణీ**

**-నేటి వరకు 8314 చెక్కులకు గాను 78.21 కోట్ల పంపిణీ**

**-లబ్ధిదారులకు భోజనాలు వడ్డించి, వారితో కలిసి భోజనం చేసిన మంత్రి పువ్వాడ**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ పథకం ద్వారా పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నియోజవకర్గ పరిధిలోని ఖమ్మం కార్పొరేషన్ 83, రఘునాధపాలెం 8 మొత్తం మంజూరైన 91 మంది కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు రూ.91.10లక్షల విలువగల చెక్కులను వీడీఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. సోమవారం 91 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇవ్వడం జరిగిందని, నేటి వరకు 8315 చెక్కు లకు గాను రూ .78.21 కోట్లు అంద జేయడం గర్వంగా ఉందన్నారు. ఇంత భారీ మొత్తంలో ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేదని స్ప ష్టం చేశా రు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బ ంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధి దారులకు భోజనాలు వడ్డించారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజ నం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్‌డీఓ రవీం ద్రనాథ్, తహసిల్దార్, కార్పొ రేటర్లు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# పాపపు సొమ్ము చూసుకొని విర్రవీగొద్దు

కాంట్రాక్టు పనుల్లో అక్రమాల ద్వారా పాపపు సొమ్ము కూడబెట్టుకున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక ఉగ్రవాదిగా మారి రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్నాడని దుయ్యబట్టారు. తనపై ఒక బచ్చాగాడ్ని నిలబెట్టి గెలిపిస్తానని చేసిన సవాల్‌పై భగ్గుమన్నారు. రాజకీయాల్లో నువ్వే ఒక బచ్చావని, 60 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ కుటుంబం నుంచి వచ్చానన్నారు. పీడిత, తాడిత ప్రజల కోసం కొట్లాడినవాళ్ళమన్నారు. తన తండ్రి ఎన్నో ఉద్యమాలు నడిపారని, మరి నీ చరిత్ర ఏమిటని నిగ్గదీశారు. 2016లో టీఆర్ఎస్ పార్టీలోకి రాకముందు నీ ఆడిట్ రిపోర్ట్, ఇప్పుడు రిపోర్టు పెట్టమన్నారు. వేల కోట్లు ఎలా సంపాదించావని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ చలవతోనే కదా? పార్చునర్ కారులో తిరిగిననీవు నేడు ఫెరారీ, ఆడి కార్లలో తిరుగుతున్నావన్నారు. నిన్ను వదిలి పెట్టం బిడ్డా అంటూ వార్నింగ్ ఇచ్చారు. నీ కింద పని చేసిన సబ్ కాంట్రాక్టర్లు నీ పని పట్టేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. రేపు ఖమ్మం కూడా వస్తారని తెలిపారు. నిన్ను తరిమి కొట్టే రోజు ఎంతో దూరం లేదు అని తన దైన శైలిలో పొంగులేటిపై పువ్వాడ తన ఉగ్రరూపం చూపించారు. అడ్డగోలుగా అడ్డదారిలో డబ్బు సంపాదించిన నువ్వు అ డబ్బు ఉంది కదా అని విర్ర వీగుతున్నావని, పిట్టల దొర మాదిరిగా వేషాలు వేస్తున్నావన్నారు. అమెరికా ప్రెసిడెంట్, రష్యా ప్రెసిడెంట్ తెలుసనీ కట్టే తుపాకీ పట్టుకొని పిట్టలదొర కామెడీలాగా మాట్లాడుతున్నావని, ఎంపీగా ఖమ్మం జిల్లాకు చేసిన ఒక మంచి పని చెప్ప గలవా అని ప్రశ్నించారు. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి ఎక్కినట్లు, కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీసిన చందంగా మాట్లాడటం మానుకోవాలని మంత్రి అజయ్ పొంగులేటికి హితవు పలికారు.

ఖమ్మం చుట్టు ఉన్న గుట్టల మట్టి కాజేస్తున్నానని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నావని, ఆ గుట్టల మట్టి నేషనల్ హైవే కోసం తీసుకొని పోతున్నారన్నారు. అభివృద్ధిలో భాగంగానే అది జరుగుతుందని తెలిపారు. దానికీ తనకు సంబంధం లేదని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా చేస్తున్న పనులను వక్రీకరించి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. మట్టి క్లియర్ అయిన తర్వాత ఆ భూములను పేదలకు పంచుతామని పేర్కొన్నారు. డిసెంబర్ నెలాఖరు వరకు పోలీసుల ఎస్కార్ట్‌తో ముందు వెనుక వాహనాలతో తిరిగిన నువ్వు పోలీసులను విమర్శిస్తావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018 ఎన్నికల్లో నీ మనుషులు అనుకున్న వారికి ఐదుగురికి టికెట్స్ ఇస్తే గెలిపంచలేక పోయావని, పైగా వైరాలో పార్టీ అధికార అభ్యర్ధి మదన్‌లాల్‌ను ఓడించి అక్కడ స్వతంత్ర్య అభ్యర్ధిగా పోటీ చేసిన వ్యక్తిని గెలిపించావన్నారు. మధిరలో లింగాల కమల్‌రాజ్‌ను గెలిపించలేకపోయావని, నీ అభ్యర్ధులు తాటి వెంకటేశ్వర్లు, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావులు గెలవలేదన్నారు. అందుకే నీకు 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ టికెట్ ఇవ్వలేదని తెలిపారు. అయినప్పటికీ నీలో మార్పు రాలేదని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాతా మధుకు వ్యతిరేకంగా పనిచేశారన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్ధులకు వ్యతిరేకంగా ఉన్న అభ్యర్ధులకు వ్యతిరేకంగా డబ్బులు ఇచ్చావని, ఇందుకు పాపారావు, మేయర్, కమర్తపు మురళిలు సాక్ష్యం అని తెలిపారు. నీ డబ్బుకు అమ్ముడుపోయే నాయకులు ఇక్కడ లేరని, నలుగురికి డబ్బులు ఇచ్చి సభలు పెట్టి అదే గొప్పగా ఫీలవుతున్నావన్నారు. సభ పెట్టితే ఖాళీ కుర్చీలను చూసి అ ఫ్రస్టేషన్‌లో తనను తిడుతున్నాడన్నారు. ఏ రాజకీయ పార్టీలకు పోవాలో తెలియన ఫ్రెస్టేషన్‌లో ఉన్న వ్యక్తివి అని పొంగులేటిపై ధ్వజమెత్తారు. ఒక సిద్ధాంతం లేదని, ఒక విలువ లేదని, ఒక గుణం లేదన్నారు. కేవలం డబ్బు రాజీయంతో పనిచేయాలని చూస్తున్నావ్.. ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. టీఆర్ఎస్ అభ్యర్ధులను ఇదే పార్టీలో ఉండి ఓడించిన ఘన మైన చరిత్ర నీదని గుర్తు చేశారు. 2018లో నువ్వు చేసిన పిచ్చి పనికి 2019లో నీకు సీటు రాకుండా చేసింది. 2014లో కూరాకుల నాగ భూషణం గొంతు కోసిన చరిత్ర మర్చిపోయావా? పోయిన ఎన్నికల్లో కమల్‌రాజ్, మదన్‌లాల్‌ల గొంతులను కోసిన వ్యక్తివి నువ్వు. బిడ్డా వచ్చే రోజులలో నీ దగ్గర సబ్ కాంట్రాక్ట్ చేసి నశష్టపోయిన వాళ్ళ చిట్టా చాలా పెద్దగా ఉందన్నారు. వాళ్లంతా నీకు వచ్చే రోజుల్లో నీకు స్వాగతం చెప్ప బోతున్నారన్నారు. ఇప్పుడేదో పొడుస్తా. కరుస్తా అంటున్నావని, నీవు కాంగ్రెస్‌లోకి పోతున్నావని, అక్కడ కూడా ఇదే కొనసాగిస్తే నీ పని అయి పోవడం ఖాయమని పొంగులేటి వైఖరిపై పువ్వాడ విమర్శలు గుప్పిస్తూనే సెటైర్లు వేశారు. ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, బచ్చు విజయ్‌కుమార్, కమర్తపు మురళి, కర్నాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని పలు డివిజన్‌లలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారం భించారు. సుడా నిధులు మొత్తం రూ.60లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్స్‌ను వారు ప్రారం భించారు. నగరం లోని 16వ డివిజన్ దంసలాపురంను కాలనీ లో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్‌ను ప్రారం భించారు. నగరం లోని 18వ డివిజన్ రామ కృష్ణ నగర్‌లో రూ.20లక్షలతో నిర్మిం చిన రెండు సీసీ రోడ్స్‌ను ప్రారం భించారు. నగరం లోని 19వ డివిజన్ శ్రీరాంనగర్ రోడ్ నెం .1లో రూ.20 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, మున్సి పల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్‌లు మెడారపు వెంకటేశ్వర్లు, మందడపు లక్ష్మీమనోహర్, చామకూరి వెంకన్న, రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, కొల్లు పద్మ, నాయకులు అంజిరెడ్డి, పరమేష్ తదితరులు ఉన్నారు.

# నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ కొరియర్లు, మిలీషియా సభ్యుల అరెస్టు

**కొత్తగూడెం క్రైం, మే 22 - ప్రభాతవార్త:**

నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ కొరియర్లు, మిలీషియా సభ్యులను దుమ్ముగూడెం మండలం ములకనపల్లి అటవీ ప్రాంతంలో దుమ్ముగూడెం పోలీసులు, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు కలిసి సంయుక్తంగా నిర్వహించిన కూంబింగ్‌లో 10 మంది అనుమానితుల్ని పట్టుకున్నారు. వారిని విచారించగా అందులో ఐదుగురు నిషేదిత మావోయిస్టు పార్టీ కొరియర్లు, మిగిలిన ఐదుగురు నిషేదిత మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యులుగా నిర్ధారణ అయింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ వినీత్ పాల్గొని వివరాలు వెల్లడించారు. అరెస్టు అయిన మావోయిస్టు పార్టీ కొరియర్లు వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన జన్ను కోటి, నర్సంపేట మండలంకు చెందిన ఆరెపల్లి శ్రీకాంత్, లింగాపురం గ్రామానికి చెందిన మేకల రాజు, కోనాపురం గ్రామానికి చెందిన చిలివేరు రమేష్, లక్ష్మీపురం గ్రామానికి చెందిన తాళ్లపల్లి ఆరోగ్యంలు ఉన్నారు.

అరెస్టు అయిన మావోయిస్టు పార్టీ మిలీషియా సభునయలు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఆవుపల్లి గ్రామానికి చెందిన ముసికి రమేష్, ముసికి సురేష్, బాడిస లాలు, సోడి మహేష్, మడివి చేతు ఉన్నారు.

వీరి వద్ద నుంచి 90 బండిల్స్ కార్డెక్స్, 500 డిటోనేటర్లు, 600 స్లర్రి స్టిక్స్, ఒక బోలెరో వాహనం, ఒక ట్రాక్టర్, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్ధాల వ్యాపారం చేస్తున్న వారు ఎవరు కూడా నిషేదిత మావోయిస్టు పార్టీకి ప్రత్యక్షంగా,

పరోక్షంగా కానీ పేలుడు పదార్ధాలు సరఫరా చేయవద్దని, ఒకవేళ సరఫరా చేస్తే అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# గర్భిణీ స్త్రీలు సాధారణ ప్రసవాలకు భయపడాల్సిన అవసరం లేదు

*తల్లాడ, మే 22, ప్రభాతవార్త*



గర్భిణీ స్త్రీలు సాధారణ ప్రసవాలకు భయపడాల్సిన అవసరం లేదని తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రత్నమనోహర్, డాక్టర్ అల్తాఫ్‌లు అన్నారు. సోమవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవం చేయించుకున్న మహిళకు కేసీర్ కిట్‌ను అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వంద శాతం సాధారణ ప్రసవాలు చేసేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. సాధారణ ప్రసవాలు చేయించుకున్న వారికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని, వారికి ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్టు కూడా అందిస్తామని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది వారిని కంటికి రెప్పలాగా చూసుకుంటారని పేర్కొన్నారు. ప్రసవం అనంతరం కూడా ఫీల్డ్‌లోని హెల్త్ సిబ్బంది వారి గృహాలను సందర్శించి, వారి ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌కి తెలియజేస్తామని డాక్టర్ రత్న మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ బిందుకళ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనోహరంగా రామయ్య కళ్యాణం





*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం: డియస్పి



*అన్నపురెడ్డిపల్లి, మే 22, ప్రభాతవార్త*

రానున్న వ్యవసాయ సీజన్‌లో రైతులు నకిలీ విత్తనాల భారీన పడి నష్టపోకుండా తెలంగాణా ప్రభుత్వఆదేశాల మేరకు నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు డియస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ బూర్గుడెం వద్ద జాతీయ రహదారిపై నకిలీ విత్తనాలఅక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానిత వాహనాలను, వ్యక్తులను తనిఖీ చేయటం జరుగుతుందని, ఎవరైనా నకిలీవిత్తనాలు అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకోవటం తో పాటు పిడి యాక్ట్ నమోదు చేయటంజరుగుతుందన్నారు. విత్తనాల దుఖానాలలో నిరంతరం తనిఖీలు ఉంటాయని, చెక్‌పోస్టులలో విధులు నిర్వహించేవారు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈయన వెంట సిఐ వసంతకుమార్, ఏడిఏ అఫ్జల్ భేగం,చంద్రుగొండ యస్.ఐ విజయలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

# శివాలయంలో మహాఅన్నదానం



*అన్నపురెడ్డిపల్లి, మే 22, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రసిద్ద దేవాలయం శ్రీ బ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామివారి దేవాలయంలోసోమవార ం కాంగ్రేస్ మండల అధ్యక్షులు వనమా గాంధీ కుటుంబ సభ్యుల అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## నేరాలు-దారుణాలు

# గన్నవరంలో తరగతులను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు



*వైరారూరల్, మే22,ప్రభాతవార్త:*

వైరా మండలం గన్నవరం జెడ్పిహెచ్ఎస్‌లో పదో తరగతి ఫెయిలైన విద్యార్థులకు నిర్వహిస్తున్న తరగతులను ఎంపిడివో శ్రీదేవి, సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిటిసి సౌజన్య, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ లాల్ మహ్మద్, పంచాయతీ సెక్రటరీ నాగశ్రీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య పాల్గొన్నారు.

# సతీష్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

*వైరా, మే22,ప్రభాతవార్త:*



వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన చల్లా వెంకటేశ్వర్లు తన కొడుకు చల్లా సతీష్‌పై ఆదివారం రాత్రి కొండకొడిమ పోతుండగా మార్గమధ్యలో హరీష్, మరికొంత మంది కలిసి దాడి చేశారు. ఈ దాడిలో సతీష్ తలకి తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మం హాస్పిటల్‌కి తరలించాము. అక్కడ చికిత్స పొందుతున్నాడు. తన కుమారుడిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఉపాధి కార్మికుల ఆవేదన పట్టించుకోరా...

*సారపాక, ప్రభాతవార్త :*



సారపాక ప్రాంతంలో ఫారెస్టు అడవిలో పనిచేస్తున్న ఉపాధి కార్మికులను కార్మిక సంఘం బృందం, ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు సందర్శించారు. అడవిలో పనిచేస్తున్న నేల తెగక చెట్లు ఏర్లులో పని తెగక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కూలీల వెంట తీసుకెళ్ళిన మంచినీరు కూడా ఎండ వేడికి తాగలేని పరిస్థితి నెలకొందని అన్ని ఒత్తిళ్ళతో పనిచేసినా ఎంత నగదు పడుతుందో తెలియని పరిస్థితి నెలకొని కార్మికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. చాలా ప్రమాదకరంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఉపాధి కార్మికులు వాళ్ళంతట వాళ్ళే పని మానేసి ఇళ్ళల్లో ఉండే విధంగా తీసుకొస్తున్న మోడీ, అందుకోసం రానున్న కాలంలో కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వాన్ని ఖచ్చితంగా ఇంటికి పంపాల్సిన బాద్యత మన జాతీయ గ్రామీణ ఉపాది కార్మికులపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన, బత్తుల శ్రీను, బోళ్ళ ధర్మ, బోరం సత్యనారాయణ, తమ్మిశెట్టి వీరమ్మ, బోరం లక్ష్మీకాంత, కుమారి, ధనలక్ష్మి, యశోద, తదితరులు పాల్గొన్నారు.

# జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే అర్జీలు పెట్టుకోండి

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తులను గిరిజన దర్బార్‌లో అర్జీదారులు చేసుకోకూడదని, జీవనోపాధి పెంపొందించుకోవాడిని, స్వయం ఉపాధి పథకాలకుదరఖాస్తులనుమాత్రమే గిరిజనులు అర్జీలు పెట్టుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ ప్రోటూ అన్నారు. సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల పట్టాల కొరకు, రైతుబంధు రుణాల కొరకు, మీసేవ కేంరదాలు నెలకొల్పు కొని జీవనోపాధి పెంపొందించుట కొరకు, డైలీ వేజ్ వర్కర్ల జీతాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక



సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకొనుట కొరకు, అకాల వర్షాల వలన పంట పొలాల్లో ఆరబోసిన ధాన్యం తడిచిపోవడంతో నష్టపరిహ్వారం ఇప్పించుట కొరకు, పిడుగు పాటుకు ఆవులు చనిపోవడంతో నష్టపరిహారం ఇప్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి సబ్సిడీ రుణాల కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు పెట్టుకొని జీవించడానికి రుణ సౌకర్యం ఇప్పించుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, మోటారు, బోరు ఇప్పించుట కొరకు, అలాగే ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు పరిష్కరించుట కొరకు, గిరిజనులు దరఖాస్తులు సమర్పించారని అన్నారు. గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించి, వారి జీవనోపాధికి తప్పకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ(జనరల్) డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఎస్ఓ సురేష్‌బాబు, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, డీఎస్ఓ ప్రభాకర్‌రావు, మేనేజర్ ఆది నారాయణ, జేడీఎం హరికృష్ణ,అధికారులు చల పతి, ప్రమీల భాయ్, వెంకటేశ్వర్లు, దుర్గయ్య, నరేష్, రాజా చార్యులు, బాలమల్లు, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.


**ABDULKALAM INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES**

VEPALAGADDA(V),SUJATHANAGAR(M),BHADRADRI KOTHAGUDEM(DIST)-507120

(Approved by AICTE New Delhi,Affiliated to JNTUH Hyderabad)

**WANTED FACULTY**

Applications are invited for the posts of Professor/Associate Professors/Assistant Professors and Lab Technicians in CIVIL,EEE,ECE,CSE,MECH,MINING,MBA and Humanities departments. eligibility Qualifications and pay as per AICTE norms. Candidates should come with their complete Bio-Data, 2 sets of Photocopies of all the Original Certificates, Previous Experience/Service Certificates and 2 Passport Size Photographs. unable to attend interview can send their resume to akits.org@gmail.com on are 23/05/2023 contact for any other queries-9885073548,9133397892

**Sd/-**
**Principal**




# అడ్వకేట్ యాక్ట్ వెంటనే అమలు చేయాలి

**-మణుగూరు బార్**

**అసోసియేషన్ న్యాయవాదులు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 22:*
ఇటీవల తుంగతుర్తిలో ప్రముఖ న్యాయవాది యుగందర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. అడ్వకేట్ యాక్ట్ వెంటనే అమలు చేయాలని న్యాయవాదిపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే విచారించి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు మరల జరగకుండా ఎమ్మెల్యేలు సైతం పక్షపాతం చూపించకుండా ఇన్వెస్టిగేషన్ నిర్వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖచ్చితంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకువచ్చి దాడుల్ని అరికట్టాలన్నారు.



ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాస్, వలసాల శైలజా, సంధ్య, కందిమల్ల నర్సింహారావు, నగేష్‌కుమార్, రామ్మోహన్‌రావు, బాస్కర్‌రావు, నాగార్జునరెడ్డి, గద్దల సాంబ, వాసవి, మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా స్క్రీనింగ్ పరీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 22:*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలు బుగ్గ, ఖమ్మంతోగులో మలేరియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలతో పాటు తునికాకు సేకరణకు వచ్చిన వారికి కూడా రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్, పుష్పరాణి, రాంప్రసాద్, సుజాత, కౌసల్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందమైన గుండ్రని చేతిరాతతో చక్కని ఫలితాలు

**-భరోసా వెల్ఫేర్ సొసైటీ గౌరవ**

**అధ్యక్షులు లింగబాబు, సర్పంచ్ ప్రసాద్**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 22:*



అందమైన గుండ్రని చేతిరాత వలన పరీక్షల్లో చక్కని ఫలితాలు వస్తాయని భరోసా వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షులు ఎం.లింగబాబు, కూనవరం సర్పంచ్ ఏనిక ప్రసాద్‌లు అన్నారు. అన్నారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ సీఆర్ క్లబ్ నందు ఆదివారం భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హాండ్ రైటింగ్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చక్కటి గుండ్రని రాత నేర్పించేందుకు భరోసా సొసైటీ వెల్ఫేర్ కమిటీ చేపట్టిన కార్యక్రమం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో హాండ్ రైటింగ్ శిక్షకులు షేక్ మహబూబ్ హుస్సేన్, భరోసా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎండీ అమీనుద్దీన్, బి.స్వరూపారాణి, బి.శశికిరణ్, జహీర్‌ఖాన్, దీపక్, విల్సన్‌రాజ్, ముజాఫర్, జయాకర్, యాకూబ్‌పాషా, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జనసమితి ప్లీనరీని జయప్రదంచేయండి

*అశ్వాపురం,మే22,ప్రభాతవార్త.*



నేడు పాల్వంచలోని ఫారెస్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ హాల్‌లో జరుగనున్న తెలంగాణ జనసమితి భద్రాద్రికొత్తగూడెం జిల్లా మొదటిప్లీనరీని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మొండికుంటలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లీనరీకి ముఖ్య అతిధిగా తెలంగాణ ఉద్యమ రథసారథి,టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ హాజరవుతున్నారని,విద్యార్థులు,నిరుద్యోగ యువతీ యువకులు,ఉద్యమకారులు కార్మికులు కర్షకులు మేధావులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు.సకలజనుల పోరాటంతో,1200మంది విద్యార్థుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ కేవలం కేసీఆర్ కుటుంబమే లబ్దిపొందుతుందని,మిగులు రాష్ట్రాన్ని 5లక్షలకోట్ల రూపాయల అప్పులపాలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.తెలంగాణ ప్రజల సమస్యలను గాలికొదిలేసి,బీఆర్ఎస్ పేరుతో దేశాన్ని ఉద్దరిస్తానని కలలు కంటున్నాడని,రాష్ట్రంలో పరిపాలన అదుపుతప్పి అవినీతి లంచాలు దోపిడీలు నియంతృత్వం రాజ్యమేలుతుందని,ప్రశ్నించే గొంతుకలను అక్రమ కేసులతో నిర్బంధిస్తున్నారని అన్నారు.ప్రశ్నాపత్రాల లీకేజీలతో విద్యార్థుల,టిపిఎస్సీ పరీక్ష పేపర్లను అమ్ముకొని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు హాజరవుతున్న కోదండరామ్ నాయకత్వాన్ని బలపరిచి ప్లీనరీని జయప్రదం చేయాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి,కార్యదరి ్శ పిప్పళ్ళ శ్రీనివాస్,ఉపేందర్,శ్రీను,సాయి తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలు అమ్మితే చర్యలు

*మొగుళ్లపల్లి, మే22, ప్రభాతవార్త*



ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి పింగిలి సురేందర్‌రెడ్డి, ఎస్ఐ జాడి శ్రీధర్ వ్యాపారస్తులకు సూచించారు. మండల కేంద్రంలో సోమవారం రైతు వేదికలో విత్తన, ఎరువులు, పురుగు మందుల చట్టాలపై విక్రయదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ నాయకులు ఏలేటి నర్సిహారెడ్డి, టి బాపురావు, వ్యవసాయ విస్తరణ అధికారులు జ్యోత్స్న, నాగరాజు, ప్రవలిక తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్‌గా బడితెల సమ్మయ్య

*భూపాలపల్లి, మే22, ప్రభాతవార్త*



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్‌గా బడితెల సమ్మయ్య ను నియమించినట్లు ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్య సోమవారం ప్రకటించారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రకటించారు. భూపాలపల్లి ఏరియాలో టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్‌గా పనిచేసిన కొక్కుల తిరుపతి అకాల మరణంతో ఏరియాకు సమర్థవంతమైన నాయకత్వం కరువైందని, దీంతో గత కొంత కాలంగా ఫిట్ కమిటీల నిర్ణయం తీసుకొని బ్రాంచీ వైస్ ప్రసిడెంట్‌గా బడితెల సమ్మయ్యను ఎంపిక చేయటం జరిగిందని వెల్లడించారు. కాగా బడితెల సమ్మయ్యను వైస్ ప్రసిడెంట్‌గా నియమించటం పట్ల పలు గనులకు చెందిన ఫిట్ కార్యదర్శులు, ఇతర నాయకులు హర్షం ప్రకటించారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**-అతిక్రమించిన వారిపై**

**కఠిన చర్యలు**

**-సిఐ రాజగోపాల్**

*పినపాక ప్రభాతవార్త:*
రైతులకు ఫెర్టిలైజర్ దుకాణాల యజమానులు నాణ్యమైన విత్తనాల అమ్మాలని స్థానిక ఏడుల్లా బయ్యారం సిఐ రాజగోపాల్ అన్నారు. మండల వ్యాప్తంగా గల ఫెర్టిలైజర్ షాపులను ఎస్సై



నాగుల మీరా ఖాన్ వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ.. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎరువుల, పురుగుమందుల విత్తనాలు అమ్మకాలు నిర్వహించరాదని హెచ్చరించారు. ముఖ్యంగా రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే ఆ వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, దుకాణం సీజ్ చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా మండల పరిధిలోని రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, సీల్ లేకుండా లూస్‌గా ఉన్న విత్తనాలను కొనుగోలు చయవద్దని సూచించారు. లైసెన్స్ ఉండి విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు దుకానా3ల ముందు స్టాక్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని యజమానులకు సూచించారు. పోలీస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా భాగ్యరెడ్డివర్మ జయంతి వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

దళితుల అభ్యున్నతికి దళిత మహిళల విద్యార్జన కోసం బాగ్యరెడ్డివర్మ ఎనలేని కృషి చేశారని అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. సోమవారం భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఇతరజిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో సాంఘీక సంక్షేమ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహానీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించుకోవడం ద్వారా వారిని గౌరవించుకోవడంతో పాటు మహానీయుల స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, జిల్లా



సాంఘీక సంక్షేమ అభివృద్ధిశాఖ అధికారిణి సల్మాభాను, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిరాజ్‌కుమార్, గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్‌రావు, కలెక్టర్ ఏఓ మోతిలాల్ వివిధ శాఖల అధికారులు,దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. భాగ్యరెడ్డివర్మ 135వ జయంతి వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:

ఆది హిందు ఉద్యమ పితా మహుడు డా.బాగ్యరెడ్డి వర్మ (జననం మే 22 1888, మరణం ఫిబ్రవరి 18 1939) 135వ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి అడీషనల్ ఎస్పి కెఆర్‌కె ప్రసాద్‌రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిణ వర్గాలకు నాణ్యమైన విద్యను అందించి,విద్యా విప్లవం సృష్టించి,మహాత్మాజ్యోతిరావుపూలే వారసత్వాన్ని కొనసాగించిన బాగ్యరెడ్డి వర్మ మహానీయుడని అన్నారు. వారి స్ఫూర్తితో హైద్రాబాద్ నగరంలో బాగ్యరెడ్డి వర్మ ఎన్నో పాఠశాలలను



ప్రారంభించి అన్ని వర్గాల వారికి చదువును అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ మంజుభార్గవి, వెల్ఫేర్ ఆర్ఐ స్పర్జన్‌రాజ్, ఏఆర్‌యస్ఐ చిన్నబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్‌తోనే ప్రాజెక్టుల అభివృద్ధి : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,22మే,ప్రభాతవార్త:

బిజెపి కేంద్రం మంత్రి మహేంద్రనాథ్ పాండే దేవరకొండ నియోజకవర్గం నక్కలగండి ప్రాజెక్టు సందర్శనలో భాగంగా ఆదివారం రాత్రి వచ్చిన ఆయన ప్రాజెక్టు గురించి , దేవరకొండ నియోజక వర్గ అభివృద్ధి జరగటంలేదని మాట్లాడటంతో అందుకు స్థానిక ఎమ్మెల్యే రవీంద్రకుమార్ స్పందిస్తూ సోమవారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కేంద్ర మంత్రి కెసిఆర్ చేస్తున్న ప్రాజెక్టు పనుల అభివృద్ధిపై నిజనిజాలు తెలియకుండా అవాస్తవాలు మాట్లాడటం రాజకీయ దురుద్దేశ్యం అని మండి పడ్డారు.మంత్రికి కళ్లు ఉన్నాయో లేదో సరిగ్గా చూసి మాట్లాడాలని అన్నారు.నియోజకవర్గంలోని ప్రాజెక్టులు, రిజర్వాయర్‌ల పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. తెలంగాణ వచ్చిన తరువాత ప్రాజెక్టు పనులు శరవేగంగా



జరగుతున్నాయని అన్నారు. రైతులు ,ప్రజలు అడగక పోయినా ప్రాజెక్టులు , లిఫ్టు పనులు శరవేగంగా జరగుతున్నాయని పేర్కొన్నారు.కేంద్ర మంత్రి పగటిపూట వచ్చి చూస్తే అభివృద్ధి కనపడేదని, రాత్రిపూట వస్తే ఎలా కనిపిస్తాయని దుయ్యబట్టారు. బిజెపి నాయకులకు ఎక్కడ కాలువలు ఉన్నాయి,ఎక్కడి నుండి నీళ్ల ఎక్కడికి వెళుతున్నాయో తెలియని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు.ప్రాజెక్టులకు జాతీయ హోదా ,నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.కేంద్ర మంత్రి ఒక్కరోజు టూరిస్టుగా వచ్చి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని , దేవరకొండ ప్రాంత ప్రజలు బిజెపిని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేక కేంద్ర మంత్రి విమర్శలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి కేతావత్ బాలు, చందంపేట మండల అధ్య క్షులు ముత్యాల సర్వయ్య, దేవరకొండ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, ఉజ్జిని విద్యా సాగర్‌రావు,వైస్ చైర్మన్ రహత్ అలీ, వేముల రాజు, పొన్నబోయిన సైదులు, ఆరెకంటి రాము లు, పల్స వెంకటయ్య, బైరెడ్డి కొండల్‌రెడ్డి, చిత్రం ప్రదీప్, బొడ్డుపల్లి కృష్ణ, ఇలియాస్, జయంత్ ,తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

చింతపల్లి ,22మే,ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం వర్కాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి , సర్పంచ్ వింజమూరి రవి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు



అధ్యక్షులు ఉజ్జయిని విద్యాసాగర్‌రావు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, మహిళా అధ్యక్షురాలు పున్రెడ్డి సుమతి రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు మర్ల నందయ్య, ఉడుత అక్రం యాదవ్,మాస బాస్కర్, దండేటి ప్రసాద్, కుంభంశ్రీశైలం, వందనపు ఆంజనేయులు, ఎండి ఖాలేద్, నల్ల శంకర్, సిమర్ల శ్రీనుయాదవ్, రమేష్ నాయక్, బాలాజి, వరికుప్పల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ధనుంజయ హాస్పిటల్ ఉచిత వైద్య శిభిరం

చింతపల్లి ,22మే,ప్రభాతవార్త:

చింతపల్లి మండలం మాల్ పట్టణ కేంద్రంలో ధనుంజయ హాస్పిటల్ ఆధ్వర్యంలో నవీన హాస్పిటల్ వైద్య బృందంచే ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మధు, డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ మంగళవారం మాల్ పట్టణ కేంద్రంలో గల ధనుంజయ హాస్పిటల్ వారిచే మండల ప్రజలకు గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్, డయా బెటిక్ డాక్టర్లచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచిత మందులు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మార్నింగ్ వాకింగ్‌లో స్థలాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

నకిరేకల్, మే22, ప్రభాతవార్త:



నకిరేకల్ మున్సిపాలిటీ 7వ వార్డు బాబాసాయిగూడెంలో మార్నింగ్ వాక్‌లో భాగంగా నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఉమారాణికృష్ణమూర్తి, 7వ వార్డు కౌన్సిలర్ కొండ శ్రీను గౌడ్‌తో కలిసి ముత్యాలమ్మ గుడి పక్కన ఖాళీస్థలం, భగీరథ, వాటర్ ట్యాంక్ ప్రక్కన ఖాళీ స్థలం (ఘూతు), మసీదుకు ఎదురుగాఉన్న పాత ఊర భావి, మరియు పీర్లకొట్టంకి ఎదురుగా ఉన్న స్థలాన్ని పరిశీలించారు. రెండు రోజుల్లో ఈ గవర్నమెంట్ ఖాళీస్థలంలో చెట్లు తొలగింపు కార్యక్రమం మొదలుపెడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 7 వార్డు కౌన్సిలర్ కొండ శ్రీనూగౌడ్, నర్ర నరసింహ, తాడూరి ముత్తయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్‌ట్రెండ్ ఆధ్వర్యంలో న్యూ విజన్ స్కూల్ విద్యార్థులకు సన్మానం

నకిరేకల్, మే22, ప్రభాతవార్త:



ఎస్ఎస్‌సి2023 పరీక్షా ఫలితాల్లో నకిరేకల్ న్యూ విజన్ స్కూల్ టౌన్ ఫస్ట్ వచ్చిన కారణముగా నకిరేకల్ రిలయన్స్ ట్రెండ్ యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులను సన్మానించడం జరిగింది.

## రాయితీపై జీలుగ, జనుము విత్తనాలు

కేతేపల్లి, మే 22, ప్రభాతవార్త:

వానాకాలం 2023 24 సంబంధించి రాయితీపై సరఫరా చేయుటకు కేతేపల్లి ప్రాథమిక సహకార సంఘం నందు జీలుగు, జనుము విత్తనాలు అందుబాటులో వున్నవి. కావున రైతులు ఈ అవకాశం ఉపయోగించుకోగలరు. అవసరం ఉన్న రైతులు తమ యొక్క పట్టాదార్ పుస్తకం, ఆధార్‌కార్డు తీసుకొని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించగరు. ప్రభుత్వ రాయితీ మినహాయించిన తర్వాత జీలుగ 30కెజి బస్తా ధర రూ. 842.70లు (రైతు చెల్లించవలసినది) జనుము 40కెజి బస్తా ధర. 1224.80లు పచ్చిరొట్ట పంటలను పూత దశలో నెలలో కలియ దున్నటం వలన భూమిక నత్రజని స్టిరీకరణ జరిగి నేల భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం తెలిపారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

నకిరేకల్, మే22, ప్రభాతవార్త:



నకిరేకల్ మండలంలోని మంగలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దోరేపల్లి శ్రీకాంత్ ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రీపేర్ అవు తుండగా కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కోచింగ్‌కి డబ్బులు లేకపోవ డంతో తనే స్వయంగా బచ్చుపల్లి గంగాధర్‌రావును కలవడంతో, వెంటనే స్పందించి కోచింగ్ మరియు బుక్స్‌కి కావలసిన రూ.8500లు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల శ్రీను, ఎస్‌యంసి చైర్మన్ గునగంటి సురేష్, దొంగల మల్లయ్య, తుమ్మల నగేష్, పూల సుధాకర్,షేక్ మున్నీర్ మరియు బిజిఆర్ సైన్యం యువత పాల్గొన్నారు.

# డివిజన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం

**గడప గడపకు గులాబీజెండా**

**కార్యకర్తలకు కొండంత అండ**

**కార్యకర్తల ఎదుగుదల, పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేద్దాం**

**కేసిఆర్ నాయకత్వనా 3వ సారి అధికారం మనదే**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్, అధ్యక్షతతన ముందాడ భవన్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ఎన్నో పోరాటాలు, ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించుకున్నామని సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా ముందుకు సాగుతూ రెండు సార్లు అద్భుతమైన పాలన అందించామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి పార్టీ భలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ప్రతి కార్యకర్త కాలనీలో ఉన్న సమస్యల పట్ల అవగాహనతో ఉండి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, లీడర్లు, కార్యకర్తల మధ్య సమన్వయం, కార్యకర్తలు ఆర్థికంగా ఎదగడానికి కావాల్సిన తోడ్పాటుపై కార్యకర్తలను ఒక్కొక్కరికి అడిగి తెలుసుకున్నారు. ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటామని ప్రభుత్వ పథకాలైన దళితబంధు, డబుల్‌బెడ్ రూమ్స్ ఇతర పథకాలలో నిరుపేద కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలందరు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రతిపక్షాలు చేసే కుట్రలు చేదించడంలో ముందుండాలని ఎమ్మెల్యే సూచించారు. జీవో 58, 59 అమలుకైజు ప్రతి గుడిసెవాసుల కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి వారి వాడల్లో తన స్వంత ఖర్చుతో మీ సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసి గుడిసెవాసుల పట్టాల కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి కార్యకర్త బాధను అవసరాన్ని తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని రాజకీయాలు పక్కనబెట్టి నియోజక ప్రజల ఎదుగుదలకు తోడ్పాటును అందించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నారని అందుకే 3800 కోట్లు కేటాయించి మన నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నామని అహర్నిషలు శ్రమించి మన నియోజకవర్గంలోని కలెక్టర్‌ట్‌ని అజంజాహి మిల్స్‌కి తెచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. 1100 వందల కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామన్నారు. మంచి వైద్యం మనకు అందుబాటులో ఉంటుందని అదే హాస్పిటల్‌లో రెండు వేల ఉద్యోగాలు మన బిడ్డలకు దొరుకుతాయని ఎమ్మెల్యే అన్నారు. ఓరుగల్లు ప్రజల చిరకాల వాంచ బస్‌స్టేషన్ 75 కోట్లతో నిర్మించబోతున్నామని 5 కోట్లతో మహిళా కార్మిక భవనం, మోడ్రన్ కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, మాంసహారానికి ప్రత్యేక మార్కెట్లు నిర్మించుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలోని వరద ముపు నివారించడానికి అంఢర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్విస్తున్నామని, ఇప్పటికి వాడ వాడన సీసీ రోడ్లు, పూర్తి చేసి అద్భుతంగా మార్చుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకులు ఈ నియోజకవర్గాన్ని కార్మికులు దొరికే కర్మాగారంగా వాడుకున్నారు. తప్ప ప్రజల ఎదుగుదలకు ఏ మాత్రం సహకరించలేదని ఎమ్మెల్యే అన్నారు. అంతే కాకుండా పోటి పరీక్షలకు పేదపిల్లలు అర్హత సాధించాలని 11 రోజుల పాటు కోచింగ్ సెంటర్, మెటీరియల్ భోజనం ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఇంత గొప్పగా ఆలోచించి ప్రజల మేలుకొని పనిచేస్తున్నామని తానెప్పుడు నిఖార్సుగా ప్రజలకోసమే నిలబడుతామని ఎమ్మెల్యే అన్నారు. బిజెపి పార్టీ నుండి పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్, మాజీ మార్కెట్ చైర్మన్ టి.రమేష్‌బాబు, జడ్ఆర్సీ మెంబర్ చింతాకుల సునీల్, మాజీ కార్పొరేటర్ జారతి, రమేష్, డివిజన్ అధ్యక్షులు పోలెపాక యాకుబ్, జారతి, శ్రీనివాస్, పోలెపాక విజయ్, రజిత, లక్ష్మి, శైలజ, పాపయ్య, రాజు, రవి, నర్సింగరావు, ఎలకంటి సతీష్, మనిదీప్, నిఖిల్ మల్లెషం, పరమేశ్వర్, ముజాహిద్దున్, శ్రీకాంత్, సూరయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీధర్‌బాబుకు ఘన సన్మానం

మహాముత్తారం, మే22, ప్రభాతవార్త

కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ విజయం సాధించటంలో కృషిచేసిన ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కాంగ్రేస్ పార్టీ నాయకులు ఇనుకొండ వెంకట్‌రెడ్డి సోమవారం శాలువా కప్పి సన్మానం చేశారు. సోమవారం హృదయ పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి సన్మానం చేశారు.

## అకాల వర్షానికి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి

**కూలిన ఇండ్ల స్థలంలో డబుల్ రూమ్స్ నిర్వహించాలి**

**తాత్కాలిక చర్యలతో పాటు నిత్యావసర సహాయం అందించాలి**

**వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు**

వరంగల్ ప్రభాతవార్త మే 22:



అకాల వర్షం గాలి వానలతో ఇండ్లు కూలిపోయిన నిరుపేదలందరికీ నష్టపరిహారం చెల్లించి డబుల్ బెడ్రూంలు కేటాయించాలని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ తూర్పులో గాలి వానకు కూలిపోయి గాయాల పాలైన కుటుంబాలను ఇండ్లను బిజెపి శ్రేణులతో కలిసి పర్యటించారు. అనంతరం సతీష్ బాబు మాట్లాడుతూ వర్షానికి నగరంలోని పలు ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదల ఇండ్ల పై కప్పులు, రేకులు గాలికి కొట్టుకుపోయి, మరి కొన్నిచోట్ల సిమెంటు రేకులు కూలీ గాయాల పాలయ్యారు. నరుపేదలు నివసించే ప్రాంతాలలో అకాల వర్షాల వల్ల గతంలో పంటలు నష్టం జరిగి పరిస్థితి చూశాము, ఇప్పుడు ఇంటి పై కప్పులు రేకులు కూలీ నష్టపోయిన పరిస్థితులు చూస్తున్నాం అని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉండబడే వీరందరూ ప్రతి రోజు పొట్ట కూటి కోసం పని చేసుకునే కార్మికులని, ఈ విపత్తు కారణంగా ఇండ్లు కూలడం భాధాకరమని ఇదేవిధంగా పలు ప్రాంతాలలో కూడా చాలామందికి దెబ్బలు తగిలి గాయాల పాలయ్యారని అన్నారు. ముఖ్యంగా దళితవాడల్లో తిరిగిన తర్వాత అరులైన వారందరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అప్లికేషన్లు పెట్లుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తామన్న డబుల్ బెడ్ రూమ్ వస్తాయన్న నమ్మకం పెట్టుకుని రేకుల కిందనే జీవనం సాగిస్తున్న కారణంగా ఈరోజు ఇలా నష్టపోయారని దినికంతటికి ప్రభుత్వమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీటినన్ని పరిగణలోకి తీసుకొని వీళ్ళందరికీ తక్షణ నష్టపరిహారం చెల్లించి వెంటనే డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 19వ డినిజన్ అధ్యక్షులు బొడ్డు రాకేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ నాగరాజు, నాయకులు రఘునాథ్ రెడ్డి, మార్టిన్ లూథర్, మాదాసు రాజు, పుప్పాల రాజేందర్, ఒంటెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఓక కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి

**మృత్యువులోనూ వీడని సోదర బంధం**

**ఒకరు రైల్వే ట్రైనీ టీసీ, మరోకరు సాఫ్ట్ వేర్**

ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 22:

ఎల్కతుర్తి బావుపెట్ సమీపంలో హసన్‌పర్తి మండలంలోని అనంతసాగర్ క్రాస్ వద్ద సోమవారం తెల్లవారు జామున కరీంనగర్ రూట్లో వెల్తున్న లారీ డీకొని ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలియచేస్తున్నారు. వారిలో ఒకరు శివరాం (24) రైల్వే ట్రికెట్ కలెక్టర్ కాగా రెండో వ్యక్తి హరికృష్ణ (23) సాఫ్ట్ వేర్. ఇద్దరు అన్నదమ్ములు కావడంతో బిడ్డలను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల ఆర్తనాదాలు స్థానికులను కన్నీరు పర్యంతం చేశాయి. ఘటన స్థలానికి చేరుకున్న ఎల్కతుర్తి ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ఎస్సై పరమేష్, హసన్ పర్తి ఎస్సై దేశిని విజయ్ కుమార్ పోలీసు సిబ్బంది పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీసుల అధ్వర్యంలో గుర్తించేందుకు చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న సీసీ టీవీ పుటేజిని పరిశీలించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం కందుగులకు చెందిన ఇద్దరు కుమాదులను కష్టపడి పెద్ద చదువులు చదివించి ప్రయోజకులను చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు వారిద్దరూ ప్రయోజకులుగా ఎదగడంతో గ్రామంలో ఆ కుటుంబానికి మంచి పేరుంది. ఇక త్వరలోనే ఇద్దరికీ పెళ్లి చేద్దామనుకున్న వారి ఆశలు అడియాశలుగానే మిగిలాయి. సోమవారం శివరాం, హరికృష్ణలు హైదరాబాద్ లో కొలువులో చేరడానికి కందుగుల నుంచి తెల్లవారు జామున 5 గంటలకు తమ ద్విచక్రవాహనం హైదరాబాద్ బయలుదేరారు. మార్గమధ్యలో అనంతసాగర్ క్రాసు రోడ్డు వద్ద మరోవాహన్నా క్రాస్ చేస్తున్న సమయములో ద్విచక్రవాహనాన్ని వేగంగా ఢీ కొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం మార్చురీకి తరలించారు. అనంతరం మృతుల తండ్రి మనోహర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## నిర్ధేశిత గడువులోగా సమస్యలను పరిష్కరించాలి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

ప్రజావాణిలో స్వీకరించిన సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని జీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జీడబ్ల్యూ ఎంసీ కౌన్సిల్‌హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో నగరవాసుల నుండి ఆయన వినతులు స్వీకరించారు. ప్రజావాణికి వచ్చే దివ్యంగుల సౌకర్యార్థం కార్యాలయంలో వెంటనే వీల్ చైర్ ఏర్పాటు చేయాలని కమీషనర్ అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ విభాగం 31, పన్నుల విభాగం 8, ఇంజనీరింగ్ విభాగం 14, పబ్లిక్ హెల్త్, శానిటేషన్ విభాగము 6, వాటర్ సప్లయ్, విద్యుత్ విభాగము 6 మొత్తం 65 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో కొన్నింటిని సత్వరమే పరిష్కరించడం జరిగిందని అలాగే వివిధ వింగ్‌లకు చెందిన సంబంధిత అధికారులకు సత్వర పరిష్కారానికి సిఫార్సులు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, ఇంచార్జి అదనపు కమీషనర్ అనిస్‌ఉర్‌రషీద్, ఎస్‌ఈలు ప్రవీణ్‌చంద్ర, కృష్ణరావు, సిపి వెంకన్న, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్, సిహెచ్‌వో శ్రీనివాసరావు, డిప్యూటి కమీషనర్‌లు జోనా, శ్రీనివాస్‌రెడ్డి, బయాలజిస్టు మాధవరెడ్డి, అన్ని వింగ్‌ల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ కడారి రమ, ఎంపీటీసీ రజిత**

ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 22:

మండలంలోని ఇంద్రనగర్ లో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కడారి రమ ఎంపిటిసి రజిత ఎంపీడీవో తూర్పాటి సునీత ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలింగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం ఒక అమూల్యమైన కార్యక్రమం గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా హైమద్ జిపేద్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# వచ్చేనెల 2 నుంచి 21 రోజుల పాటు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**- విలేఖరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధులు**



*కొత్తగూడెం, మే 22 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్2వ తేదీ నుంచి 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికార ప్రతినిధులు లకావత్ గిరిబాబు, షేక్ అన్వర్‌లు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని, జిల్లా వ్యాప్తంగా ఈ వేడుకలు అట్టహాసంగా జరగనున్నాయని, అందరూ పాల్గొనాలని కోరారు. రైతువేదికలను ముస్తాబు చేసి రైతులు రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగస్వాములై ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. మలిదశ ఉద్యమం నిర్మాణ సారథి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడు అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేసి చావును ముద్దాడి తెలంగాణను తెచ్చిన మహానుభావుడు సీఎం కేసీఆర్ అని, ఆంధ్రా పాలకుల దోపిడీ నుంచి ముఖ్యంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం కొట్లాడి నీళ్ల నిధులు నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించి ఉద్యమాన్ని నిర్మించి ప్రజలను చైతన్యపర్చి తెలంగాణను సాధించి ప్రజాక్షేత్రంలోకి వెళ్లి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు ఎక్కడ అన్యాయం జరగకుండా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అనతి కాలంలోనే లక్షల కోట్ల సంపదను సృష్టించి రైతులకు, ప్రాజెక్టులు, చెరువులు, కాలవలు నిర్మించి నీళ్ల అందించి వ్యవసాయాన్ని పండగలా మార్చిన గొప్ప దార్శనీకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోరె భాస్కర్, కర్నే మురళి, యాంపాటి సందీప్‌రెడ్డి, రేగా యూత్ సభ్యుడు పోతురాజు రవి పాల్గొన్నారు.




## న్యాయవాదిపై దాడికి బార్ ఖండన

*కొత్తగూడెం లీగల్, మే 22 - ప్రభాతవార్త:*



రాజకీయ వైషమ్యాల నేపద్యంలో న్యాయవాది, కాంగ్రెస్ నాయకుడైన యుగేందర్‌పై జరిగిన దాడిని కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ తీవ్రంగా ఖండించారు. బార్ అసోసియేషన్ తరపున అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ ఈ దాడిని ఖండిస్తూ సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం దళితబంధు పథకంలో అవకతవకలను ప్రశ్నించినందుకు యుగందర్‌పై దాడి జరిగిందని అన్నారు. దాడులు జరిపే సంస్కృతి అతిహేయమైందని, మానవ హక్కుల ఉల్లంఘన అని, దీనిని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని ఆయన అన్నారు.

## వాలీబాల్ పోటీల నిర్వాహకుడికి సన్మానం

*కొత్తగూడెం టౌన్, మే 22 - ప్రభాతవార్త:*



డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆదేశానుసారం జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో చుంచుపల్లి మండల మెగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. 14 జట్లు హోరాహోరీగా పాల్గొనగా విన్నర్‌గా 4 ఇంక్లైన్ జట్టు నిలిచింది. రన్నర్‌గా మూలుగ్గూడెం జట్టు నిలిచింది. ఈ జట్లకు నగదు బహుమతితో పాటు మెమోంటోలు కూడా అందించారు. ఈ పోటీలను ఆర్గనైజింగ్ చేసిన సంధ్యా రాజేశ్వరరావును ఈస ంధర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి అంజి, కొల్లూరు వెంకట్, బొట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక గర్జనతో సింగరేణిని పరిరక్షించుకుందాం

*కొత్తగూడెం, మే 22 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థను నిర్వీరనయం చేసేందుకు కుట్ర పన్నుతున్న మోడీ ప్రభుత్వంపై తిరగబడి సంస్థను పరిరక్షించుకుందామని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. జీకేవోసీ, ఆర్‌సీహెచ్‌పీ, సివిల్ డిపార్ట్‌మెంట్‌లలో సోమవారం జరిగిన పిట్ సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గుబ్లాకులను అదానీ, అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులకు కారుచౌకగా అమ్మేస్తుందని, బొగ్గుగనులను ప్రైవేటీకరించబోమని హామీ ఇచ్చిన మోడీ కార్మికులను మోసం చేస్తూ టెండర్లు ఆహ్వానించడానికి విమర్శించారు. కార్మికుల పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలు బీజేపీ పాలనలో నిర్వీర్యం అవుతున్నాయని, 44 కార్మిక చట్టాల్లోని 29 చట్టాలను నాలుగు కోడులుగా యాజమాన్యాలను అనుకూలంగా మార్చి వేశాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి శేష్య, మిర్యాల రంగయ్య, వీరస్వామి, బందెల నర్సయ్య, మల్లికార్జున్‌రావు, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల ఎజెండానే ప్రజాగర్జన సభ

*కొత్తగూడెం టౌన్, మే 22 - ప్రభాతవార్త:*



ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, పోడు సాగుదారులకు పట్టాలు, రాజ్యాంగ, లౌకిక వ్యవస్థల పరిరక్షణ ఎజెండాగా జూన్ 4న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో లక్ష మందితో జరిగే ప్రజాగర్జన సభ నిర్వహిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. జిల్లా కార్యాలయంలో సోమవారం ప్రచార వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. బీజేపీ పాలనలో ప్రజలో అభద్రతాభావం నెలకొందని, ఈ పరిస్థితిలో ప్రజలందరూ ఏకమై దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతిపరులు, అక్రమార్కులకు బీజేపీ అండగా నిలుస్తోందని, ప్రజలకు చెందాల్సిన సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. ఈ ప్రజాగర్జన సభలో జాతీయ కార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శులు డాక్టర్ నారాయణ, అజీజ్ పాషా, చాడ వెంకటరెడ్డిలతో పాటు ప్రజా గాయకులు గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్‌లు హారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, దుర్గారాశి వెంకటేశ్వరరావు, వై.శ్రీనివాస్‌రెడ్డి, సలిగంటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## జేబీసీసీఐ 11వ వేతన ఒప్పందం వివరాల వెల్లడి

*కొత్తగూడెం టౌన్, మే 22 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం ఏరియా జేవీఆర్‌వోసీ గేట్ మీటింగ్‌లో కోల్‌కత్తాలో రెండు రోజులుగా జరిగిన జేబీసీసీఐ 11వ వేతన ఒప్పందంలో ఐఎన్‌టీయూసీ, ఎస్‌సీఎంఎల్‌యూ సెక్రటరీ జనరల్ జనప్రసాద్, పర్మనెంట్ వేజ్‌బోర్డు సభ్యులు, ఒప్పందాలపై సంతకాలు చేసిన వాటి వివరాలను కారఇ్మకులకు వివరించారు. అలవెన్సులపై 25 శాతం, 19 శాతం ఎంజీబీ, పెరుగుదల గురించి కార్మికులకు వివరించారు. ఐఎన్‌టీయూసీ వల్ల అలవెనునసలపై మెరుగైన అగ్రిమెంట్ జరిగిందని, ఇది ముమ్మాటికి కార్మికలు విజయమేనని అన్నారు. అన్ని జాతీయ సంఘాలతో కలిసి అగ్రిమెంట్ చేశారని, ఐఎన్‌టీయూసీ మొదట నుంచి చెప్పిన విధంగా భారతదేశంలో ఇతర ప్రభుత్వ పరిశ్రమల కంటే మెరుగ్గా 10వ వేజ్‌బోర్డు కంటే మెరుగ్గా కార్మికులకు ఎక్కువ లాభం జరిగేలా ఒప్పందం చేశారని అన్నారు. కార్మికులకు కొత్త జీతాలు కేంద్ర ప్రభుత్వ అనుమతి రాగానే జూలై 1వ తేదీ నుంచి చెల్లిస్తారని అన్నారు. ఈ గేట్ మీటింగ్‌లో త్యాగరాజు, ఆల్బర్ట్, రావి నాగేశ్వరరావు, ప్రసన్న, తిరుమలరావు, సక్రు, బాలాజీ, బాజీ తదితరులు పాల్గొన్నారు.

## గొత్తికోయలను ప్రభుత్వం గుర్తించాలి

*చుంచుపల్లి, మే 22 - ప్రభాతవార్త:*



వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో స్థిరపడిన ఆదివాసీ వలస గొత్తికోయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి పౌరులుగా గుర్తించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మండలంలోని మర్రిగూడెం, జగ్గారం, గడ్డిగుట్ట, పాలవాగు తదితర ఆదివారం గ్రామాల్లో సోమవారం సీపీఐ ప్రతినిధి బృందం పర్యటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీరికి కుల ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు జారీ చేసే విషయంలో రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గొత్తికోయలు విదేశీల నుంచి వచ్చిన వారు కాదని, ప్రభుత్వం, అధికారులు గుర్తించాలన్నారు. బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, వాసిరెడ్డి మురళి, నీడాల సుధాకర్, కట్టా పుల్లయ్య, వీరభద్రం, ఉదయ్, నాగరాజు, విశ్వనాథం, చెన్నారావు, పాల వెంకటేశ్వర్లు, భీమయ్య, నంద, అడమయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## డీజీఎంఎస్ ఉదాసీనత, నిర్లక్ష్యవైఖరిపై బీఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

*కొత్తగూడెం, మే 22 - ప్రభాతవార్త:*



డీజీఎంఎస్ ఉదాసీనత, నిర్లక్ష్యవైఖరి పైన ఏబీకేఎంఎస్ – బీఎంఎస్ ఆధ్వర్యంలో ధన్‌బాద్‌లో భారీ నిరసన ర్యాలీ, డీజీఎంఎస్ కేంద్ర కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దేశంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి కోసం మరింత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు గనుల్లో కార్మికుల రక్షణ, భద్రత నియమాలు, చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ అవినీతి, నిర్లక్ష్య ధోరణి వల్ల తీవ్రమైన ప్రాణాంతక ప్రమాదాలు పెరుగుతున్నాయని, దీంతో ఉత్పత్తి, ఉత్పాదకత పెరుగుదలపై ఉన్న శ్రద్ధ భద్రతపై లేకపోవడం శోచనీయమని అన్నారు. ఈ కారర్యక్రమంలో పి.మాధవ్ నాయక్, యాదగిరి సత్తయ్య, పవన్‌కుమార్, పేరం రమేష్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.




## నిజాయితీని చాటుకున్న వసంతకుమారి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వసంతకుమారి తన నిజాయితీని చాటుకున్నారు. సోమవారం తన ఖాతా పొరపాటున ఫోన్‌పే ద్వారా మహబూబాబాద్‌కు చెందిన మదన్‌గోపాల్ అనే వ్యక్తి ఖాతా నుండి రూ.12,400లు జమ అయ్యాయి. జమ చేసిన వ్యక్తి ఫోన్ చేయడంతో తన ఖాతాను చూసుకోగా జమ అయ్యినట్లు నిర్ధారించుకుని రోజు వారి ఫోన్‌పే లిమిట్ అయిపోయినా కానీ తన భర్త చేతన మీ సేవా యజమాని భూక్యా రంజిత్‌నాయక్ బ్యాంకు ఖాతా నుండి తక్షణమే నగదు తిరిగి పంపారు. దీంతో సదరు వ్యక్తి మదన్‌గోపాల్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో తెలుసుకున్న పలువురు పట్టణ ప్రముఖులు రోజు వారి లిమిట్ అయిపోయిన కూడా వేరే వారి ఖాతా నుండి తక్షణమే నగదు జమ చేసిన ఉపాధ్యాయురాలు వసంతకుమారిని అభినందించారు. ఇటువంటి వారు ఉండడం గర్వకారణం అని కొనియాడారు.

## తడిచెత్త, పొడిచెత్తపై ప్రజలకు అవగాహన

**దుమ్ముగూడెంలో ప్రజలకు అవగాహన**

**కల్పించిన ఎంపీడీవో ముత్యాలరావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రజలు తడిచెత్త, పొడిచెత్తను వేరువేరుగా ఉంచాలని, అట్టి చెత్తను పంచాయతీ ట్రాక్టర్‌ల ద్వారా సేకరించి జరుగుతుందని దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు ప్రజలకు తెలిపారు. సోమవారం దుమ్ముగూడెం గ్రామంలోని పలు వీధుల్లో తిరుగుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానాన్ని ప్రజలకు వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పంచాయతీ కార్యదర్శి సందీప్, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాయం భూభమ్మకు నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దఆర్లగూడెం గ్రామానికి చెందిన పాయం భూభమ్మ (60) అనారోగ్యంతో సోమవారం మృతిచెందింది. మృతదేహాన్ని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు బల్లా సాయికుమార్, నోముల రామిరెడ్డి పెద్దఆర్లగూడెం గ్రామంలో భూభమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతురాలు భూభమ్మ కుటుంబానికి సీపీఐ పార్టీ తరుపున సానుభూతి సంతాపాన్ని తెలిపారు.

# కేరళ స్టోరీ ఒక కట్టు కల్పిత కథ

**-సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య**

భద్రాచలం ప్రభాతవార్త:



ముస్లిం మైనార్టీలపై దుష్ప్రచారం చేసి వారిని ఈ దేశంలో ఒంటరిని చేసే కుట్రలో భాగంగానే బీజేపీ దాని అనుబంధ మతోన్మాద సంఘాల విష ప్రచారంలో భాగంగానే కేరళ స్టోరీ ఒక కల్పిత కట్టుకథ అని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరేయ్య అన్నారు. సోమవారం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సా రెడ్డి అధ్యక్షతన జరిగిన కేరళ స్టోరీ వాస్తవాలు వక్రీకరణలు అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌కి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముస్లింలను ఉగ్రవాదులుగా చిత్రీకరించే ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయని విమర్శించారు. కాశ్మీర్ ఫైల్స్ కేరళ స్టోరీ అని ఒక కట్టుకథలతో ప్రజలలో విద్వేషాలను రెచ్చగొడుతున్నారని అన్నారు. మతోన్మాదులు చేసే విష ప్రచారం పట్ల ప్రజల ప్రవర్తన ఉండాలని ఆయన కోరారు. దేశంలో రోజురోజుకి పెరిగిపొతుతన్న నిరుద్యోగం ఆర్థిక మాన్యం నుండి దృష్టి మళ్లించేందుకే ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్రంలో మతోన్మాదులను అడుగుపెట్టనీయకుండా ఉండేందుకు సీపీఎం పార్టీ తీసుకుంటున్నా రాజకీయ ఎత్తుగడలను ప్రజలు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు కారం పుల్లయ్య, ఎలమంచిలి వంశీకృష్ణ, మర్లపాటి రేణుక, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, నాదెండ్ల లీలావతి, పారెల్లి సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు బెల్లంకొండ కుసుమ నాగరాజు, లక్ష్మణ్ కొరడా శ్రీనివాస్, ముస్లిం మైనార్టీ నాయకులు మున్నాఫ్ ఎండి.సర్వర్, యాకూబ్ మియా, సుకూర్ రబ్బాని పాల్గొన్నారు.

## 12 రాష్ట్రాలు సైకిల్‌యాత్రతో చుట్టేసాడు ..

**-నర్సాపురంలోని చిన్నఅరుణాచల క్షేత్రం,పర్ణశాలను సందర్శించిన విజయ్‌గోపాలకృష్ణ**

**-దేశంలో నెలకొల్పాలని దేవుళ్ళను మొక్కుకున్న గోపాలకృష్ణ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దేశంలో శాంతి నెలకొల్పాలని, ఘర్షణలు లేకుండా చూడాలని దేవుళ్లను ప్రార్ధిస్తూ దేశంలోని వివివిధ దేవాలయాలను సైకిల్ యాత్ర ద్వారా సందర్శించి సోమవారం దుమ్ముగూడెం మండలానికి విజయ్‌గోపాలకృష్ణ అనే భక్తుడు సైకిల్‌యాత్ర ద్వారా చేరుకున్నాడు. కర్ణాటక రాష్ట్రంలోని రాయిసూరి జిల్లా చందనూరు పట్టణానికి చెందిన విజయ్‌గోపాల్‌కృష్ణ మార్చి 11వ తేదీన సైకిల్‌యాత్రను ప్రారంబించారు. అక్కడ నుండి సైకిల్ ద్వారా బయలు దేరి 12 రాష్ట్రాలను చుట్టేశాడు. ఉదయాన్నే సైకిల్ ద్వారా తన యాత్రను కొనసాగించి మధ్యాహ్నం విశ్రాంతి తీసుకుని అనంతరం తన యాత్రను కొనసాగిస్తూ వివిధ రాష్ట్రాలను చుట్టేశాడు. సోమవారం దుమ్ముగూడెం మండలంలోని చిన్న అరుణాచల క్షేత్రానికి చేరుకున్నాడు. ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి విజయగోపాలకృష్ణను సాదరంగా దేవాలయంలోనికి ఆహ్వానించాడు. చిన్న అరుణాచలేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించాడు. అనంతరం దేవాలయం ప్రాంగణంలో జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఇక్కడ నుండి పర్ణశాల పుణ్యక్షేత్రం మేడారంలోని సమ్మక్క సారలమ్మల దేవాలయం చేరుకుంటానని అనంతరం వరంగల్ వెళ్తున్నట్లు విజయగోపాలకృష్ణ ప్రభాతవార్తకు తెలిపారు. దేశంలో ఎలాంటి ఘర్షణలు, విద్వేశాలు లేకుండా శాంతిని నెలకొల్పాలంటూ వివిధ దేవుళ్ళను వేడుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో చిన్నఅరుణాచల క్షేత్రాన్ని సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.

## 5వ రోజు సాకేతపురిలో చల్లని మజ్జిగ వితరణ

సారపాక, ప్రభాతవార్త:



సాకేతపురి వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో సోమవారం సాకేతపురి నాలుగు రోడ్ల కూడలి వద్ద చల్లని మజ్జిగ సుమారు 300 లీటర్లు, 1000 మంది బాటసారులకు, సుదూర ప్రాంతాల నుండి బస్సులలో, ఆటోలలో ప్రయనించే ప్రయాణికులకు పంపిణీ చేయడం జరిగింది. వర్తక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, సిలువేరు వీరాంజనేయులు, రాంజీ, తాళ్లూరి నాగేశ్వరరావు, అయ్యప్ప, శ్రీనివాస్ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం నిర్వహించిన పర్యావరణ ప్రేమికులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం ప్రభుత్వ కలప డిపో దగ్గర యర్రంశెట్టి కృష్ణ ఇంటివద్ద అంతర్జాతీయ జీవ వైవిద్య దినోత్సవం సందర్భంగా పిచ్చుకలకు, బంగారు పిచ్చుకలకు, ఇతర పక్షులకు సజ్జలు, నూకలు, బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా జీ.భూపతిరావు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా పక్షులను రకరకాల కారణాలతో సంహారించడం జరుగుతుందని, ఫలితంగా జీవ సమతుల్యత దెబ్బతిని వాటి మనుగడ ప్రశ్నార్ధకం అవుతుందని, వాటిని సంరక్షణ చేసి పోషించవలసిన బాధ్యత మన అందరిపైన ఉన్నదని అన్నారు. అదేవిధంగా వైల్డ్ లైఫ్ మెంబర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. పక్షి జాతి నశించకుండా జీవ వైవిద్యాన్ని కాపాడావలసిన బాధ్యత పర్యావరణ ప్రేమికులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పక్షి ప్రేమికులు ఎర్రంశెట్టి కృష్ణ, ఋషి, కడాలి నాగరాజు, ప్రియాంక, ఊటుకూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

## 25న జరిగే ఎస్టీ ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్, ఇంటి ముట్టడిని జయప్రదం చేయండి

**-పాయం సత్యనారాయణ**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో సోమవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్య నారాయణ మాట్లాడుతూ.. ఫిబ్రవరి నెలలో అసెంబ్లీ 11 బీసీ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం తీర్మాణం చేసినందుకు ప్రభుత్వంలో ఉన్న ఎస్టీ ఎమ్మెల్యేలు గాని, ప్రతిపక్షంలో ఉన్న ఎస్టీ ఎమ్మెల్యేగాని ఆ యొక్క తీర్మానాన్ని వ్యతిరేకించకుండా బుద్ధ విగ్రహంలా కూర్చొని స్వాగతం పలికిన 12 మంది ఎస్టీ గిరిజన ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్ ముట్టడిని ఈనెల 25న రాష్ట్రంలో ఎస్టీ నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేల భరతం పట్టాలని గిరిజన సంఘాల జేఏసీ తరపున గిరిజనులందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పొడియం కుమారి, కొమరం భద్రమ్మ, కారం సమ్మక్క, పద్మ పాల్గొన్నారు.




# కొమరారంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

ఇల్లెందు రూరల్, మే 22 - ప్రభాతవార్త:

మండలంలోని కొమరారం గ్రామంలో బీఆర్ఎస్ భారీ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఆవిర్భవించిన నాటి నుంచి తెలంగాణలో ఎన్నో ప్రాంతాలు ఎన్నో పల్లెలు ఒక రూపు రేఖలను మార్చినటువంటి తెలంగాణ సీఎం కేసీఆర్ ఘనతగా భావించవచ్చని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి పోడు భూముల సమస్యలను వెంటనే తీర్చడానికి పోడు భూముల పట్టాలు ఇవ్వడానికి కార్యాచరణ ప్రూఫ్ దాల్చారు త్వరలోనే ప్రతీ పోడు పట్టాదారునికి పాస్ పుస్తకాలు అందిస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలంతా మమేకమై పార్టీని ముందుకు నడిపిస్తారని అన్నారు. ప్రతీ రైతుకు రైతుబీమా, రైతుబంధు అందుతోందని, ప్రభుత్వం రైతు కుటుంబానికి ఏ నాటికి మర్చిపోదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, పులిగండ్ల మాధవరావు, శీలం రమేష్, రేణుక, కోటేశ్వరరావు, సర్పంచ్‌లు అధ్యక్షుడు కుంజ కృష్ణ పాల్గొన్నారు.




## పోలీస్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో దాడులు

చండ్రుగొండ, మే 22 - ప్రభాతవార్త:



పోలీస్‌శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు షాపులను సోమవారం అధికారులు తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని అన్ని షాపులను తనిఖీ చేశారు. సీఐ వసంత్‌కుమార్, ఎస్సై విజయలక్ష్మీ, ఏడీ అబునదల్ బేగంలు పాల్గొన్నారు. మండలంలో పురుగుమందుల దుకాణాల్లో నకిలీ విత్తనాలపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తామని అన్నారు. బూర్గుడెం గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చెక్‌పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందని, వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ శాఖ, అధికారులు తనిఖీ చేస్తారని అన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

జూలూరుపాడు, మే 22 - ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శత దినోత్సవ వేడుకలను సోమవారం మండల కేంద్రంలో టీడీపీ నాయకులు నిర్వహించారు. ఇందులో భాగంగా వినోభానగర్, మండల కేంద్రంలోని గుండెపుడి క్రాస్‌రోడ్ వదనద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాలను పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం ఆవిష్కరించారు. కూరపాటి వెంకటేశ్వర్లు, రోకటి రంగారావు, కనగాల సాంబశివరావు, ఆరెం రామయ్య, ఆరెం వరలక్ష్మీ, ఎల్లంకి కృష్ణయ్య, చలమల గోవిందు, వడ్డే వెంకటనారాయణ, రోకటి నరసింహారావులు పాల్గొన్నారు.

## వాటర్‌ట్యాంకు ఎక్కి మహిళల నిరసన

జూలూరుపాడు, మే 22 - ప్రభాతవార్త:

లాటరీ పద్ధతి ద్వారా తమకు కేటాయించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను అప్పగించాలంటూ పలువురుర మహిళలు సోమవారం వాటర్‌ట్యాంకు ఎక్కి నిరసన తెలిపారు. పాపకొల్లు పంచాయతీ భీమ్లాతండాలో మూడు సంవత్సరాల క్రితం 15 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిరినమంచారని, అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిలో ద్వారా లబ్దిదారులకు కేటాయించారన్నారు. వాటిలో 15 మందికి కేటాయించిన ఇళ్లను ప్రారంభానికి ముందే కొందరు ఆక్రమించుకొని నివాసముంటున్నారని పేర్కొన్నారు. తమకు కేటాయించిన ఇళ్లను అప్పగించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత ఆరు రోజులుగా ఆందోళన చేసినా పట్టించుకోవడం లేదని, తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. విషయం తెలుసుకున్న హెచ్‌సీ శివాజీ సిబ్బందితో అక్కడికి వెళ్లి వారితో మాట్లాడి వాటర్‌ట్యాంకు మీద నుంచి కిందికి దించారు.



## పోలీసుల కుటుంబాలకు చెక్కులు అందజేసిన ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, మే 22 - ప్రభాతవార్త:



ఇటీవల కాలంలో అనారోగ్య కారణాలతో మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ తమ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ గత ఏడాది గుండెపోటుతో మరణించిన ఏఎస్సై శ్యాంసన్‌రావు కుటుంబానికి రూ.4 లక్షలు నగదును, సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన హెచ్‌సీ ముత్తయ్య కుటుంబానికి రూ.8 లక్షలు నగదును ఎస్పీ చెక్కుల రూపంలో అందించారు. భద్రత విభాగం నుంచి ఎక్స్‌గ్రేషియాగా ఈ నగదును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా పోలీస్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం

కొత్తగూడెం స్పోర్ట్స్, మే 22 - ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో మూడు రోజుల పాటు నిర్వహించే జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జేసీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, జిల్లా యువజన క్రీడల అధికారి టి.సీతారాం, జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శి స్టెల్లా పాలొనగన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యానికి ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. మారుమూల గ్రామాల నుంచి మంచి ప్రతిభ కనపర్చిన క్రీడాకారులను గుర్తించి ఇక్కడ జరుగుతున్న జిల్లా స్థాయిపోటీల ద్వారా రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో జరిగే సీఎం ఛాంపియన్‌సిప్ పోటీలకు పంపించాలని అన్నారు. మూడు రోజుల పాటు జిల్లాస్థాయిలో వాలీబాల్, కబడ్డీ, కోకో, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, రెజ్లింగ్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం తెలిపారు.



## జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సీసీఎల్ఏతో మాట్లాడి పరిష్కరిస్తాం

**- జర్నలిస్టులకు హామీ ఇచ్చిన మంత్రి పువ్వాడ**

కొత్తగూడెం, మే 22 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సీసీఎల్ఏతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. ఖమ్మంలో జర్నలిస్టులకు 33 ఎకరాలు స్థలం కేటాయించినందుకు సోమవారం టీయూడబ్ల్యూజే, టీజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో మంత్రికి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. భద్రాద్రి జిల్లా జరనలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్, మహ్మద్ షఫీ, టెంజు అధ్యక్షుడు వట్టికొండ రవి, జాతీయ కౌన్సిల్ మెంబర్ చంద్ర నరసింహారావు, నాయకులు సాక్షి బ్యూరో ఇంచార్జి టి.కృష్ణ గోవింద్ పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో విచ్చలవిడి గంజాయి మాదకద్రవ్యాల విక్రయాలను అరికట్టాలి

**-డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్**

**-డివైఎఫ్ఐ కేంద్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

కేంద్ర కమిటీ సమావేశాలు ఈనెల 27, 28 తేదీలలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని, ఈ సమావేశాలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కూరపాడు శ్రీనివాస్ పిలుపునిచ్చాడు. స్థానిక ఖమ్మం సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ వన్ టౌన్ అధ్యక్షులు రావులపాటి నాగరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో విచ్చలవిడిగా గంజాయి మాదకద్రవ్యాలు తాండవం ఆడుతున్నాయని, ప్రస్తుతం ప్రభుత్వం చర్యలు కరువయ్యాయి. తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అదేవిధంగా డివైఎఫ్ఐ కేంద్ర కమిటీ సమావేశాల్లో ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడేవలసిన కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కేంద్ర కమిటీ సమావేశాలకు పెద్ద ఎత్తున యువత హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం వన్ టౌన్ అధ్యక్షులు రావులపాటి నాగరాజు, రెహమాన్, పరిగ లక్ష్మణ్, వెంకటరమణ, మెహరాజ్, బివికే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతా

## పొన్నాల లక్ష్మయ్య పొంకనాలే తప్ప ప్రాంతానికి చేసిందేమీ లేదు

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, రాష్ట్రంలోనే పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం మాదాపురం, అప్పిరెడ్డిపల్లి గ్రామాలకు కలిపి పడమటి తండాలో సింగరాజుపల్లి, నీర్మాల గ్రామాలకు సింగరాజు పల్లి తుమ్మ గార్డెన్‌లో వేర్వేరుగా జరిగిన ఆత్మీయ సమ్మేళనాలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ డెబ్బై ఏళ్లుగా పాలించిన పార్టీలు అభివృద్ధి చేస్తే ఇప్పుడు ఇంత చేయాల్సి వచ్చేదా అని ప్రశ్నించారు. వారు పాలిస్తున్న ఇతర రాష్ట్రాల్లో చేయలేని పనులు ఇక్కడ చేస్తామని ప్రగల్బాలు పలుకుతున్నారని, అలాంటి వారిని నమ్మితే నట్టేటా మునిగినట్టే అన్నారు. పొన్నాల లక్ష్మయ్య పొంకనాలే తప్ప మంత్రిగా ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని, కేసీఆర్‌ను కాపాడుకుంటే మనల్ని కేసీఆర్ కాపాడుతాడన్నారు. పాలకుర్తి ప్రజలు మూడుసార్లు తనను బిడ్డగా ఎన్నుకున్నారని, వేర్వేరు పార్టీల గాలిలో కూడా తనను గెలిపించారని మీరు చూపిన ఆదరణను మరిచిపోలేనన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలను అందరికి అందేలా చేస్తున్నానని, అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నానని పార్టీ నేతలు, కార్యకర్తలకు తెలిపారు. బీజేపీ అధికారంలోకి రాగానే రూ.200లకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి రూ.1200 చేశారని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి అన్ని వస్తువుల ధరల పెరుగుదలకు కారకులై నేడు ప్రజలపై పెనుభారం మోపారని మంత్రి అన్నారు. ఇప్పుడే వీళ్లే తెలంగాణ ప్రభుత్వానిన బదనాం చేసేందుకు ముందుకు వస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ పాలన అద్భుతంగా ఉందని, రాష్ట్రం సుభిక్షంగా మారిందని, ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, దేశానికి మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని, మన పల్లెలు దేశానికి పట్టుకొమ్మలుగా మారాయన్నారు. ఈదశలో ఇంకా చేయాల్సిన అభివృద్ధి కొంత ఉన్నప్పటికీ ఇంత గొప్పగా గతంలో పరిపాలన సాగలేదని, అందుకే ప్రజలంతా సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని, పార్టీశ్రేణులు ఇందుకు సహకారంగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. అంతకుముందుగా సీఎం కేసీఆర్ సందేశాన్ని సమ్మేళనంలో వినిపించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, మే22, ప్రభాతవార్త

గ్రీవెన్స్ సెల్‌లో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఒసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలసి ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా గార్లమండలం ముల్కనూరు గ్రామానికి చెందిన నాయిని నాగరాజు తాను వికలాంగుడని తనకు బార్య, పిల్లలు ఉన్నారని తన కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉందని వికలాంగుల కోటాలో ఔట్‌సోర్సింగ్‌లో ఏదైనా జాబ్ ఇప్పించి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీకి చెందిన శ్యామకూరి జ్యోతి డిగ్రీ పూర్తిచేసి కంప్యూటర్ నాలెడ్జి ఉండి నిరుద్యోగురాలిగా ఇద్దరు పిల్లలను, వృద్ధాప్యంలో ఉన్న తండ్రిని చూసుకోవడం ఇబ్బందిగా ఉందని ఔట్‌సోర్సింగ్‌లో ఏదైనా ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని ధరఖాస్తులో కారారు. నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామానికి చెందిన రూపిరెడ్డి దిలీప్‌రెడ్డి తన భూమిలో గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వే చేసి రిపోర్టులో తన భూమిలో ఉన్న బోరు, పైప్‌లైన్‌కు సంబంధించి సమాచారం ఇవ్వలేదని అధికారులకు తెలియజేసినప్పటికీ ఎలాంటి ఎంక్వైరి చేయలేదని విచారణ జరిపి తనకు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఈ రోజు గ్రీవెన్స్‌లో వచ్చిన 92ధరఖాస్తులను పరిష్కారం కొరకు సంబందిత అధికారులకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డిఆర్‌డి ఎపిడి సన్యాసయ్య, జెడ్పిసిఈవో రమాదేవి, జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# పల్లెకు పాకిన వెంచర్లు

## కనుమరుగవుతున్న పంటపొలాలు

## అనుమతులేకుండానే భూమి చదును

## కొనసాగుతున్న భూమాఫియా ఆగడాలు



మహబూబాబాద్ రూరల్,ప్రభాతవార్త

ఒకప్పుడు పట్టణాలకు పరిమితమైన రియల్‌ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు ఇప్పుడు గ్రామీణ ప్రాంతానికి పాకింది. కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు పంటపొలాలను రైతుల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఆ భూమిని వెంచర్లకు అనుగుణంగా చదును చేసి కొన్నదానికంటే అధిక ధరలకు మధ్యవర్తుల ద్వారా విక్రయాలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే మహబూబాబాద్ మండలంలోని మల్యాల శివారు దామ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని కెనాల్‌కాలువ సమీపాన సుమారు 5ఎకరాల భూమిని వ్యవసాయం పేరుతో గ్రామపంచాయతీ అనుమతులేకుండా బండరాళ్లను చదునుచేసి ఆ భూమిలో వెంచర్లను హద్దులుగా ఏర్పాటు చేస్తున్నారు. ఒకప్పుడు దామ్యతండా ప్రాంతం అంతా రైతులు వ్యవసాయ భూములల్లో వివిధ రకాల పంటలు సాగుచేసుకునేవారు. ముఖ్యంగా గిరిజన రైతులు ఆ భూములల్లో ఆకుకూరలతోపాటు ఇతర కూరగాయాల పంటలను వేసవికాలంలో కూడా సాగుచేసి పట్టణాలకు తరలించి కుటుంబాలను పోషించుకునేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. కొంతమంది భూ ఆక్రమణదారులు రియల్‌ఎస్టేట్ వ్యాపారం పేరుతో అమాయక గిరిజన రైతుల నుండి పంటసాగులో ఉన్న భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారని కొంతమంది రైతులు అంటున్నారు. గుట్టలే కాదు చిన్నచిన్న బండరాళ్లను కూడా తొలగించి ఆ భూమిని చదునుచేసి అమ్ముకుంటున్నారని తెలుపుతున్నారు. దీనికి కొంతమంది రాజకీయ పార్టీ నాయకుల సహకారం ఉండడం వలనే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా అధికారులు వీటిని అరికట్టాలని, గ్రామాలల్లో ఎలాంటి పనులు చేసినా కచ్చితంగా గ్రామపంచాయతీ అనుమతులు పొందేవిధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**-భూమి యజమానికి నోటీసులిచ్చాం..**

**దామ్యతండా కార్యదర్శి జగన్:**

గతంలో కెనాల్ కాలువ పక్కన చిన్నచిన్న బండరాళ్లు ఉండేవి. ఆ భూమికి పట్టా ఉంది. ఆ బండరాళ్లను చదునుచేసి వ్యవసాయానికి ఉపయోగిస్తామని భూమి యజమాని చెప్పారు. అయితే గ్రామపంచాయతీ అనుమతి తీసుకోవాలని గత కొద్ది రోజుల క్రితం గ్రామపంచాయతీ నుండి నోటీసులిచ్చాం.

# క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి



మహబూబాబాద్, మే22, ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జెడ్పిచైర్మన్ కుమారి బిందు తెలిపారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో సిఎం కప్పు క్రీడల్లో భాగంగా ఈ నెల 22నుండి 24వరకు మండలస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా స్థాయి క్రీడలను కలెక్టర్ శశాంకతో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంగోతు బిందు మాట్లాడుతూ.. మండలస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లాస్థాయిలో పాల్గొంటున్నందున రాష్ట్రస్థాయిలో పాల్గొని జిల్లా కీర్తిని చాటాలన్నారు. యువతలో క్రీడల పట్ల మక్కువ పెంచేందుకు గ్రామస్థాయిలో తెలంగాణ క్రీడాప్రాంగాణాల పేరుతో క్రీడామైదానాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. యువతలో శక్తిసామర్ధ్యాలు నిరూపించుకునేందుకు ఇది చక్కని అవకాశం అన్నారు. కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. సిఎం కప్పు క్రీడలు జిల్లాలో మండలస్థాయిలో 11విభాగాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాల్లో కబడ్డి, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో ఆరితేరిన వారున్నారన్నారు. మున్సిపాలిటీ అధికారులు స్టేడియం అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి చెన్నయ్య, అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పిసీఈవో రమాదేవి, అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, కమీషనర్ ప్రసన్నరాణి, అనిల్‌కుమార్, కుర్షిద్, నర్సింహస్వామి,వెంకటరెడ్డి,ఛత్రునాయక్,రవీందర్,భారతి,క్రీడాకారులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

## జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్



మహబూబాబాద్, మే22, ప్రభాతవార్త

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదును చట్టప్రకారం పరిష్కరించాలన్నారు. బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించడానికి అందుబాటులో ఉంటానని ఎస్పి శరత్‌చంద్రపవార్ తెలిపారు.

# 24న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

## ప్రమాణ స్వీకారానికి భారీగా తరలిరావాలి : సీతక్క

ములుగు, మే 22, ప్రభాతవార్త :



ఈ నెల 24న ములుగు జిల్లా కేంద్రంలో జరిగే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన పైడాకుల అశోక్‌కు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ ములుగు జిల్లా సమన్వయ కమిటీ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని ఆమె తెలిపారు. గట్టమ్మ దేవాలయం నుండి జంగాలపల్లి వరకు భారీ ర్యాలీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అశోక్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం చేసే తప్పిదాలను ప్రశ్నిస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడాలని అన్నారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవివందర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పూజారి సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, బొల్లు దేవేందర్, చిటమట రఘు, ఎండీ. అఫ్సర్ పాషా, మైల జయరాం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, రసపుత్ సీతారాం నాయక్, బండి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, మండల అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి రాగానే సింగరేణి కార్మికుల కొత్త జీతం చెల్లించే అవకాశం



**టేకులపల్లి, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల పదకొండవ వేజ్ కల ప్రభుత్వ అనుమతి రాగానే కొత్త జీతం జూలైలో చెల్లించే అవకాశం అని ఎఐటియుసి అనుబంధ సింగరేణి వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె. సారయ్య అన్నారు.సోమవారం కోయగూడెం ఓసి నందు ఉదయం షిఫ్ట్‌లో కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు గని కార్మికుల పదకొండవ వేజ్ బోర్డు 10వ సమావేశం శుక్ర, శనివారాల్లో కోల్‌కత్తలో జరిగిందని, సింగేణి వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసి రెడ్డి సీతారామయ్య పాల్గొన్నారన్నారు. వేజ్‌బోర్డు చర్చల్లో యాజమాన్యం అంగీకరించిన విధంగా శనివారం సాయంత్రం ఐదు జాతీయ కార్మిక సంఘాలతో కోల్‌కత్తలో జే.బి.సీ.సీ.ఐ 11వ వేజ్ బోర్డు అగ్రిమెంట్ జరిగిందని, యూనియన్ నాయకుల సంతాకాలు చేశారన్నారు. కాని హెచ్‌ఎంఎస్ ఐఎన్టీయుసి యూనియన్ ఇతర కార్మిక సంఘాలపై తప్పుడు ఆరోపణలు చేశారని,కాని ఆవే సంఘాలు ఇతర సంఘాలతో కలసి వేజ్ బోర్డు ఒప్పదందంపై సంతకాలు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి అనుమతి రాగానే కొత్త జీతాలు జూలై 1వ తారీఖున ఇచ్చే ఏర్పాటు చేయడానికి కోల్ ఇండియా చైర్మన్ అంగీకరించారని తెలిపారు. కొత్త వేతనాల అమలు రాగానే వేతన బకాయిలు కూడా సత్వరమే చెల్లించే విధంగా ఏఐటియుసి కృషి చేస్తుందన్నారు. బోర్డు పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక అంక్షలు విధించిందని, పది సంవత్సరాల కాల పరిమితి ఉండాలని డిపిఈ గైడ్లెన్స్ అనుసరించాలని, కోల్‌ఇండియా, సింగరేణి అధికారుల సంఘం అనేక అడ్డంకులు విధించిన వాటిని అధికమించి మెరుగైన వేతన ఒప్పందం అయిదు సంవత్సరాల కాలపరిమితితో సమిష్టి కృషితో సాధించుకోగలిగామని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, టీజేఎస్ జిల్లా ఉపాధ్యాక్షులు గుగులోత్ కృష్ణ, ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, టిజేఎస్ జిల్లా సమితి సభ్యులు బానోత్ బాలాజీ, సర్వర్, సామల శ్రీనివాస్, వెంకటనర్సయ్య, వెంగల రవి, షబ్బీర్ , కనకరాజు, లక్ష్మయ్య,ఖయ్యూం, బండి సీతారాములు, వళి, ఖాదర్, సలీమ్, రామకృష్ణచారి, శ్రీనివాస్, విజయ్, కళ్యాణ్, పాషా, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న మెడికల్‌షాప్ యజమానులు



**మహబూబాబాద్, మే22, ప్రభాతవార్త** జిల్లాకేంద్రంలోని పలు మెడికల్ షాప్‌ల యజమానులు నాణ్యత లేని మందులను విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మట్టూరి నాగేశ్వర్‌రావు సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో ధరఖాస్తు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెడికల్ షాప్‌లలో పనిచేసేవారు ఫార్మాసిస్ట్‌లు లేరన్నారు. కొనుగోలు చేసిన మందులకు బిల్లులు కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు. యజమానులు ప్రభగండ మార్కెట్ మందులు యదేచ్ఛగా విక్రయాలు చేస్తున్నారన్నారు. ఇట్టి మెడికల్ షాప్‌ల నియంత్రణకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని వాపోయారు. నెలనెల మెడికల్ షాప్‌ల వద్ద నుండి రాజు అనే మద్యవర్తి ద్వారా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మమూల్లు వసూలు చేస్తుందని మెడికల్ షాప్‌ల యజమానులే అంటున్నారన్నారు. నాసిరకమైన మందులు విక్రయిస్తూ ప్రజల ప్రణాలతో చెలగాటం ఆడుతున్నారని దాంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని విమర్శించారు. రాజు అనే మద్యవర్తి హోల్‌సెల్ లైసెన్స్ తీసుకొని దాంట్లో ఎలాంటి స్టాక్ లేకుండా దాదాపు 10సంవత్సరాల నుండి ఎలాంటి లావాదేవిలు చూపకుండా లైసెన్స్‌ను కొనసాగిస్తున్నాడన్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఇన్ని సంవత్సరాల నుండి స్టాక్ లేకుండా ఎలా లైసెన్స్ రెన్యూవల్ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దాన్ని అడ్డం పెట్టుకొని మెడికల్‌షాప్‌ల వారిపై జులుం చేస్తూ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పేరు చెపుతూ రిజిస్టర్ లేని చిట్టిల దందా కొనసాగిస్తున్నాడన్నారు. రాజుకు చిట్టిలో చేరకుంటే డ్రగ్‌ఇన్‌స్పెక్టర్‌కు చెప్పి ఆ మెడికల్‌షాప్‌పై దాడులు చేపిస్తున్నాడని మెడికల్‌షాప్ యజమానులు చెపుతున్నారు. ప్రతినెలా మెడికల్ షాప్‌ల వద్ద రాజు అనే వ్యక్తి లక్షల్లో మామూళ్లు వసూలు చేసి ఇస్తున్నాడు. జనరిక్ మందులకు ఎమ్మార్పి రేటుకే మందులను విక్రయిస్తున్నాడు. జనరిక్ కొన్ని కంపెనీల మందులపై దాదాపు 50శాతం, 60శాతం, 70శాతం ఉంటే ఆ శాతాన్ని కట్‌చేయకుండా ఉన్న ఎమ్మార్పి ధరకే విక్రయిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. లైసెన్స్ తీసుకోవాలంటే కొన్ని నిబంధనలు తప్పనిసరి అవసరం. షాప్‌కు వెడల్పు 10, పొడవు 12, ఎక్స్‌పెరి అయిన మందులు ఉంచడానికి ఒక బాక్సు కూడా ఉండాలి. అవేవి లేకున్నా కొన్ని మెడికల్‌షాప్‌లకు లైసెన్స్‌లు ఎలా ఇచ్చారని అన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ప్రతాప్

**ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్** బిజెపికి రాజినామ చేసిన ముల్లంగి ప్రతాప్‌రెడ్డి సోమవారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ముల్లంగి ప్రతాప్‌రెడ్డి గతంలో కాంగ్రెస్‌పార్టీలో కొనసాగి అటుతర్వాత ఆ పార్టీకి రాజీనామ చేసి బిజెపిలో చేరారు. మరల బిజెపికి రాజీనామ చేసి తటస్థంగా ఉన్న ప్రతాప్‌రెడ్డి ఇటీవల పిసిసి అధ్యక్షుడు గతంలో కాంగ్రెస్‌లో ఉండి బిఆర్‌ఎస్, బిజెపిలో చేరిన నాయకులు తిరిగి తమ మాతృసంస్థలోకి రావాలని ఇటీవల పిలుపు ఇవ్వడంతో అందుకు అనుకూలంగా స్పందించిన ప్రతాప్‌రెడ్డి సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ప్రతాప్‌రెడ్డి మహబూబాబాద్ జిల్లా మాజీ జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు, తెలంగాణ రాష్ట్ర బాస్కెల్‌బాల్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ చైర్మన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. పట్టణంలో ప్రతాప్‌రెడ్డికి బలమైన వర్గం ఉంది. ఈయన చేరికతో కాంగ్రెస్‌పార్టీ బలోపెతం కావడానికి తోడ్పాటు జరుగుతుంది. పిసిసి పిలుపుమేరకే తాను కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ చేరిక సమయంలో కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్ ఆదివాసి జాతీయ వైస్‌చైర్మన్, ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు



బెల్లయ్యనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ నాయకులు రాంచంద్రునాయక్, నెహ్రునాయక్, బయ్యారం సొసైటి సభ్యుడు జులకంటి సీతారామిరెడ్డి, సోషల్‌మీడియా రాష్ట్ర కార్యదర్శి అంబాల శివకుమార్ తదితరులు ఉన్నారు

# గుడిసెలు కూల్చడం కాదు.. గృహాలు నిర్మించాలి




**మహబూబాబాద్ నెహ్రుసెంటర్, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గృహాలు నిర్మించాల్సింది పోయి వారు వేసుకున్న గుడిసెలను కూల్చడం బాధాకరం అని మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి, సిపియం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్యలు అన్నారు. సోమవారం గుడిసెవాసులతో కలసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కలెక్టరేట్ సమీపంలో 255సర్వే నెంబర్ భూమిలో సుమారు 50ఏకరాల్లో 2వేల మంది పేదలు వేసుకున్న గుడిసెలను రెవిన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారులు అమానుషంగా కూల్చివేయడం బాధాకరం అన్నారు. కేంద్రంలో ఎన్నికల ముందు నరేంద్రమోడి ఇచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చలేదన్నారు. అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో బ్లాక్ మనీ వెనక్కి తీసుకొస్తానని ప్రతి ఒక్కరి అకౌంట్‌లో 15లక్షలు వేస్తానని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు పేదలందరికి డబుల్‌బెడ్‌రూంలు ఇస్తానని చెప్పి హామిని నెరవేర్చలేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ భూమిలో లక్షమంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారన్నారు. మహబూబాబాద్‌లో 255సర్వే నెంబర్‌లో 170ఏకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. గత మూడు నెలలుగా ఎండనకా వాననకా దళితులు, మహిళలు, పిల్లలు, వృద్దులు రోడ్డు, నీళ్ల లేకున్నా నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల దాడులను గుడిసెవాసులు విరోచితంగా ఎదుర్కొన్నారన్నారు. గుడిసెలను తొలగిస్తే మళ్లీ వేస్తామని హెచ్చరించారు.




## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని కోయగూడెం,రావులపాడులో గ్రామంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై జిల్లా హర్టికల్చర్ అధికారి మరియన్న రైతులకు సోమవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయిల్‌ఫామ్ పంట ద్వారా రైతులకు ఎకరాకు 50 మొక్కలు రాయితీపై ప్రభుత్వం ఇస్తుందన్నారు.ఆయిల్‌ఫామ్ సాగు విధాన డైరీలను జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్‌ను సందర్శించిన డీజీఎం పర్సనల్



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు ఏరియాలోని జేకే కాలనీ, సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఏరియా డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు సోమవారం సందర్శించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఓపెన్ జిమ్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటి పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, పర్సనల్ అధికారి సాయిస్వరూప్‌లు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోండి : జీఎం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు ఏరియాలో వివిధ గనులు, విభాగాలలో పనిచేసే ఉద్యోగులు గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్‌మెంట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు కోరారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 31 వరకు తమ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఆత్మీయ సమ్మేళనానికి మంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణంలో జరగబోయే ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర రవాణా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సోమవారం ఖమ్మంలో కలిసి ఆహ్వానించారు. ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే నా బలం.... అభివృద్దే నా లక్ష్యం

*దమ్మపేట ఏజెన్సీ, మే 22, ప్రభాతవార్త:*



కార్యకర్తల బలంతో అభివృద్ధే నా లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నాని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఉదయం తాటి సుబ్బన్న గూడెంలోగల ఆయన స్వగృహంలో ప్రభాతవార్తతో ముచ్చటించారు. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కళ్యాణలక్ష్మీ,షాదీ ముబాకర్ చెక్కలను సుమారు రూ. 37 కోట్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందన్నారు. పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కేసీఆర్ అండగా ఉన్నారన్నారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పేదవారికి రూ.7 కోట్లు ఆర్థిక సహాయం చేశామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకిన సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పధకాలు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సహాయ, సహకారాలతో నియోజకవర్గ అభివృద్ధికి సాధ్యపడుతుందన్నారు. అలాగే కొన్ని కోట్ల రూపాయాలతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లను పూర్తి చేస్తున్నామన్నారు. త్వరలోనే అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి గ్రామాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. దమ్మపేటలో జూనియర్ కళాశాల, కోర్టు కూడా ఏర్పాటు అవుతుందని తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన అరటి, మామిడి, ఫామాయిల్ రైతులకు ప్రభుత్వానికి నివేధిక పంపామని, త్వరలో రైతులకు నష్టపరిహారం అందుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు నడస్తున్నామని, అభివృద్ధిని చూసి ప్రజలు నీరాజనాలు పడుతున్నారని, ప్రజలు కేసీఆర్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని, బంగారు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు అన్నారు.

## కొత్తగూడెంలో జరిగే బహిరంగ సభ విజయవంతం చేయాలి




*అశ్వారావుపేట రూరల్, మే 22 ప్రభాతవార్త:*

జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో జరిగే సిపిఐ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఇటీవల మరణించిన ఎఐటియుసి నాయకులు తిర్నాటి సత్యనారాయణ మృతికి చింతిస్తూ సంతాపం తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేసి జూన్ 4న జరిగే బహిరంగ సభకు జన సీమకరణ చేసి విజయవంతం చేయాలని కోరారు. ఇదే క్రమంలో ప్రతీ పంచాయతీ నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి పార్టీ తరపున కృషి చేయాలని, గ్రామాల్లో పార్టీ బలోపేతానికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రఫీ, సంగం కృష్ణమూర్తి, చీపుర్ల సత్యవతి, షేక్ దిల్సాద్, రిజ్వానా, శ్రీను, నాగరాజు, నాగేష్, శ్యామల, సూరయ్య, జైలాబద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి అద్దాల పంపిణీ

*కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవీఎస్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా శిబిరం నిర్వహణ, సిబ్బంది పనితీరు, పరీక్షలకు హాజరైన వారి శాతంను క్షేత్రస్ధాయిలో పరిశీలించారు.వైద్యులు, సిబ్బంది పరీక్షల అనంతరం అర్హులైన వారికి కంటి అద్దాలను వారి చేత పంపిణీ చేయించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కంటి పరీక్షలు చేయించుకొని అంధత్వాన్ని తరిమివేయాలన్నారు.అందరికీ వెలుగులు అందించటమే కంటి వెలుగు కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో పంచాఇయతీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూ, మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్ నాయక్, ఆప్తాల్మిక్ రాజశేఖర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మేకల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎరువులు అమ్మితే కఠినచర్యలు తప్పవు



*దమ్మపేట రూరల్ ,మే 22 ప్రభాతవార్త :*

మండలంలో ఉన్న పలు ఎరువులు, పురుగుమందుల షాపులను సోమవారం వ్యవసాయాధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ యసై వంశీ అనుబంధ అధికారులు సోమవారం తనిఖీలు జరిపారు. జిల్లా కలక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశానుసారం జిల్లాలోని అన్ని ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు టాసన్కఫోర్స్ యసై వంశీ తెలిపారు. ఇప్పటి వరకు వరి విత్తనాలను ఎన్ని ఎకరాలకు విక్రయించారు..? పత్తి, మిరప వంటి పంటలకు విత్తనాలు లేదా ఎరువులు విక్రయించారా...? ప్రతి దానికి బిల్లులు తప్పనిసరిగ్గా ఉండాలని ఆరా తీశారు. అనంతరం దుకాణాలలో ఉన్న స్టాకు పరిశీలన చేశారు. రికార్డులు పగడ్బందీగా ఉండాలని రైతులనుండి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా. లేదా నకిలీ సరుకులను, ఎరువులను, విత్తనాలను అమ్మినా చట్టరీత్యా చర్యలు తప్పవని షాపు యజమానులకు సూచించారు. కార్యక్రమంలో ఎఇవో రవీందర్,స్థానిక యసై రవికుమార్ తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

*దమ్మపేట రూరల్ ,మే 22 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోపరేటివ్ సొసైటీ చైర్మన్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిదిలోని ముసిన్టబండ గ్రామంలో ప్రభుత్వ వైద్యులచే ఏర్పాటు చేయబడిన ఈ కార్యక్రమంలో కంటటి సమస్యలు ఉన్నవారు, దీర్ఘకాలికంగా కంటిచూపుకు నోచుకోని వారు, మసక,రేచీకటివంటి కంటటి సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి ఉచితంగా ప్రభుత్వమే కంటి అద్దాలను ఇస్తుందన్నారు. అదేవిదంగా వృద్దులకు ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా కంటటి ఆపరేషన్‌లు కూడా చేయిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అంధత్వ నివారణ కొరకు , ప్రతి ఒక్కరూ లోకాన్ని తన కళ్ళతో తాము చూడాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి సహకారంతో ఆరోగ్యశాఖా మంత్రి హరీష్‌రావు ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది , వైద్యులు, సూపర్‌వైజర్ రామారావు, ఆయాలు, పంచాయితీ సిబ్బంది గ్రామసర్పంచ్ బత్తిన తిరుపతిరావు ,ఉపసర్పంచ్ కూకలకుంట చైతన్య మాధవరావు,యంపిటిసి రావు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## 25న అయ్యప్ప స్వామి ఆలయం భూమి పూజ

*కామేపల్లి, మే 22 ప్రభాతవార్త :*

కామేపల్లిలో ఈ నెల 25న అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న అయ్యప్ప స్వామి ఆలయం భూమి పూజ నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప భక్త మండలి గ్రామ కమిటీ అధ్యక్షులు కన్నమాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు భాగం రామారావు, ప్రధాన కార్యదర్శి తంగిళ్ళపల్లి తిరుపతయ్య, సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు, కామ వెంకటేశ్వర్లు, తాతా నరేష్, అజ్మీర మహేందర్, కోశాధికారి కన్నమాల రాంబాబు తెలిపారు. సోమవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు.అనంతరం విలేకరుల సమావేశంలో వివరాలను వారు వెల్లడించారు.ఉదయం 6గంటలకు గణపతి హోమం,7.30 గంటలకు మృత్యుం జయహోమం,9.30 గంటలకు భూ ఖనన శుద్ధి, 5గంటలకు సర్వదోష పరిహార శాంతి హోమం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా ఈ నెల 31న ఉదయం 8:12 నిమిషాలకు కేరళ నంబూద్రిలచే దేవాలయం శిలాస్దాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో భక్త మండలి సభ్యులు అజ్మీర భాస్కర్, అజ్మీరా మోతిలాల్, అజ్మీర కుమార్, జాటోత్ హీరాలాల్, దుంపటి ఉపేందర్, గుగ్గిళ్ళ నిఖిల్, అమరబోయిన తిరుపతయ్య, కాశిబోయిన నవీన్, అజ్మీర బాండు, అజ్మీరా రమేష్, గొట్టం మురళీ, పాపారావు,పేరసాని సందీప్,ఆంగోత్ రమేష్,బండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## అభయాంజనేయ స్వామి విగ్రహప్రతిష్టలో పాల్గొన్న ఎంఎల్ఏ



*దమ్మపేట ,మే 22 ప్రభాతవార్త :*

స్థానిక మండల పరిదిలోని పార్కలగండి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమానికి అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ముందుగా అభయాంజనేయ స్వామి వారి విగ్రహానికి పూజలు గావించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి, జంట సర్పాలు, శివపార్వతుల విగ్రహాలను ఆవిష్కరించారు. వేదపండితులచే ప్రతిష్టించబడిన ఈ గ్రామదేవతలకు గ్రామస్థులు భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. అనంతరం ఎంఎల్ఏ చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సందర్బంగా సర్పంచ్ కొర్సా సాగర్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ గ్రామంలో తిరునాళ్ళ ఉత్స వాలను జరపడానికి నిశ్చయించుకున్నామని , అన్ని గ్రామదేవతలను ప్రతిష్టించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, పామాయిల్ డైరెక్టర్ కొయ్యల అచ్చుతరావు, కుమారి,దమ్మపేట ఉపసర్పంచ్ దారా యుగంధర్,రాయల నాగేశ్వరరావు,రమేష్, అబ్దుల్ జిన్నా, నరేంద్ర, సీతారాములు, శంకర్,రవి,రాము, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రేవంత్ ను కలిసిన తాటి

*దమ్మపేట రూరల్ ,మే 22 ప్రభాతవార్త :*



టిపిసిసి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని సోమవారం హైదరాబాద్ లోని తన నివాసగృహంలో అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా రేవంత్‌కు శాలువాతో సత్కరించి భద్రాచల సీతారామచంద్ర స్వామి ప్రసాదాన్ని అందించారు. రాష్ట్ర రాజదానిలో జరుగుతున్న టిపిసిసి రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశానికి తాటి హాజరయ్యారు.రేవంత్ రెడ్డితో తాజాగా అశ్వారావుపేట లో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు. గతంలో కన్నా కాంగ్రెస్ కార్యకర్తలలో కర్నాటక ఎన్నికల ఫలితాల అనంతరం మంచి నూతన ఉత్తేజం కనిపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి శ్రీకాంత్ రెడ్డి,సుంకవల్లి వీరభద్రరావు,సీనియర్ నాయకులు జ్యేష్ట సత్యనారాయణ చౌదరి తదితరులు ఉన్నారు.



# అంగరంగ వైభవంగా ధ్వజస్థంభ ప్రతిష్ట వేడుకలు

**-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంఎల్ఏ**

**-జనసంద్రంగా మారిన సీతారాంపురం**

*కారేపల్లి, ప్రబాతవార్త, మే 22*

సింగరేణి మండలం సీతారాంపురంలో సోమవారం నూతన శిలాధ్వజ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అశేష జనవాహిని సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని కొడమంచిలి రాదాకృష్ణశర్మ



ఆధ్వర్యంలో వీణకుమార్ శర్మ వేదపండితుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ హాజరుకాగా ఆలయ కమిటి నిర్వాహకులు ఎంఎల్ఏకు ఘన స్వాగతం పలికారు. ద్వజస్థంభ వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎంఎల్ఏ పాల్గొని ఆలయంలో నిర్వహించిన ఉత్సవాలకు హాజరయ్యారు. పర్సా అనంతరామయ్య ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాబిరామారావు, విజయలక్ష్మీ దంపతులతో పాటు ఆలయ కమిటి సబ్యుల ఆధ్వర్యంలో



ప్రతిష్ట వేడుకలు నిర్వహించారు. ధ్వజ స్తంభానికి నిర్మాణ వ్యయం మూర్తాల వెంకట సుబ్బారెడ్డి దంపతులు అందజేయగా భక్తుల అన్నదాన కార్యక్రమానికి సీతారాపుంకు చెందిన సినీ నిర్మాత నటుడు మన్నేటి నాగేశ్వరరావు ప్రవంతి దంపతులచే మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసారు. వేలాది సంఖ్యలో భక్తులు ప్రతిష్ట ఉత్సవాలకు హాజరయ్యారు. కమిటి నిర్వాహకులు పర్యవేక్షణలో గత మూడు



రోజులుగా నిర్వహించిన ఈ ఉత్సవాలు నిరాటంకంగా కొనసాగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటి సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు ఉప్పునూరి సురేందర్‌రెడ్డి, సుడిగాలి భిక్షమయ్య, పోలూరి రామారావు, నాగండ్ల జగన్, ఉప్పునూరి అంజిరెడ్డి, సుడిగాలి



శరత్, సీతారాములు, వీరెల్లి ప్రభాకర్, మూర్తాల ఖాన్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, మండల పార్టీ అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రదాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, తోటకూరి రాంబాబు, శోభారాణి, మర్సకట్ల రోశయ్య, పసుపులేటి మోహనరావు, ముత్యాల సత్యనారాయణ, సర్పంచ్‌లు బానోతు మారు సక్రునాయక్, బానోతు కుమార్, మొగిలి ఆదినారాయణ, మాణిక్యారం ఉపసర్పంచ్ భూక్యా చాందిని, ఆదెర్ల రామారావు, తొగర శ్రీను, బానోతు కోటి, రాంకిషోర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూఈరా ఎడ్యుకేషన్ సొసైటీలో మరో కలికి తురాయి లిటిల్ ఫ్లవర్ ప్రైడ్

*వైరా, మే22,ప్రభాతవార్త:*

న్యూఈరా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో వైరా పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన మరో నూతన పాఠశాలను సోమవారం వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ ప్రారంభించారు. లిటిల్ ఫ్లవర్ ప్రైడ్ ఎక్స్‌క్యూజివ్ ఏసి క్యాంపస్‌ను ఎమ్మెల్యే రాములునాయక్ ప్రారంభించారు. న్యూలిటిల్ ఫ్లవర్ సీనియర్ సెకండరీ స్కూల్, జూనియర్ కాలేజ్ యాజమాన్యంలో నర్సరీ నుండి 7వ తరగతి వరకు ఇక్కడ తరగతులు నిర్వహించబడునని యాజమాన్యం తెలిపింది. న్యూలిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాననయం ఆధ్వర్యంలో లయన్ విద్యానగర్‌లో ఇప్పటికే అత్యాధునిక హంగులతో నర్సరీ నుండి 10+ వరకు స్టేట్, సిబిఎస్ సిలబస్ బోధిసూనత రాష్ట్రస్థాయిలో 5,7 ర్యాకులు సాధించి విద్యా వ్యవస్థలో మంచి గుర్తింపు పొందిన సంస్థగా నిలిచింది. ఈ



నేపద్యంలో నేడు ప్రారంభమైన తొలి ఏసి పాఠశాల ఆ విద్యా సంస్థలకు మరో కలికి తురాయి కానుందని, విద్యా పిపాసులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో న్యూఈరా ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ ఐవి.రమణరావు, న్యూలిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్‌రావు, డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్‌రావు, వుంద్రు శ్యామ్‌బాబు, కుర్ర సుమన్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, చంద్రావతి, మాలోతు రాందాస్‌నాయక్, కట్టా



కృష్ణార్జున్‌రావు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, డాక్టర్ కోటయ్య, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ భాస్కర్‌రావు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, చింతోజు నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేంద్రరావు, కొమిరిశెట్టి శ్రీధర్, మాదినేని దుర్గాప్రసాద్, పులి కృష్ణార్జున్‌రావు, కొత్తా వెంకటేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి నాగేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత పాల్గొన్నారు.

# నాల్గో రోజు కొనసాగుతున్న 14వ వార్డులో రిలే నిరాహార దీక్షలు

*వైరా, మే22,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 14వ వార్డు ఎస్సీ కాలనీ సోమవరం రెవెన్యూలో సర్వే నెంబర్ 83, 91లకు సంబంధించిన బల్వాతి ఇనాం పట్టాదారుల భూముల్లో 7 ఎకరాల 16 కుంటలు సమగ్ర విచారణ జరిపి అక్రమ కట్టడాలను తొలగించి ఇనామ్ పట్టాదారుల వారసులకు ఇవ్వాలని రిలే నిరహార దీక్ష చేపట్టిన 9మంది మాదిగ ఇనాం పట్టాదారు వారసులు దీక్షలో కూర్చొన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమగ్ర దర్యాప్తు చేసి వారి భూములను తిరిగి స్వాధీనపర్చాలని, లేనియెడల ఈ దీక్షను మరింత ఉధృతం చేస్తామని, 9మంది ఇనామ్ పట్టాదారు వారసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పమ్మి తిరుమలరావు, కొమ్ము నాగేశ్వరరావు, మోదుగు విజయ్, పమ్మి ప్రేమ్‌కుమార్, కొమ్ము రాంబాబు, కాంపల్లి



భూపతిరావు, కర్లకంటి నవీన్, పమ్మి దాసు, కొమ్ము విజయ్, పమ్మి సురేష్, కర్లకంటి నాగరాజు, పమ్మి సైదులు, మోదుగు రమేష్, పమ్మి మరియమ్మ, కొమ్ము బంగారమ్మ, కొమ్ము సుగుణమ్మ, కొమ్ము వెంకటమ్మ, కర్లకంటి కోటయ్య, పమ్మి సీతమ్మ, పమ్మి దేవకర్ణ, మోదుగు వాఉ, పమ్మి వాసు, పమ్మి వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల నాయకులు, అఖిలపక్ష నేతలు బొర్రా రాజశేఖర్, కరిస తిరుమలరావు, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు నారపోగు ఉదయ్, స్వేరో మాదుగుల శరత్, యంగల వెంకీ, గడ్డల నాగరాజు తదితరులు దీక్షకు సంఘీభావం తెలిపారు.




## భిక్షమయ్యకు నివాళులర్పించిన ఎంఎల్ఏ



*కారేపల్లి, ప్రబాతవార్త, మే 22*

సింగరేణి మండలం మాదారంకు చెందిన తస్నీరు భిక్షమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం బాదిత కుటుంబాన్ని వైరా శాసనసబ్యులు లావుడ్యా రాములునాయక్ పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరి ్పంచారు. ఈ కార్యక్రమంలో బాగం నాగేశ్వరరావు, తస్నీరు శేఖర్, కిలారు వెంకటేశ్వర్లు, తస్నీరు కోటయ ్య, మండల పార్టీ అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రదాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, తోటకూరి రాంబాబు, శోభారాణి, మర్సకట్ల రోశయ్య, పసుపులేటి మోహనరావు, ముత్యాల సత్యనారాయణ, సర్పంచ్‌లు బానోతు మారు సక్రునాయక్, బానోతు కుమార్, మొగిలి ఆదినారాయణ, మాణిక్యారం ఉపసర్పంచ్ భూక్యా చాందిని, ఆదెర్ల రామారావు, తొగర శ్రీను,బానోతు కోటి, రాంకిషోర్‌నాయక్ పాల్గొన్నారు.

## మండలంలో రాందాస్ నాయక్ విస్తృతపర్యటన

*కారేపల్లి, ప్రబాతవార్త, మే 22*



సింగరేణి మండలంలో సోమవారం, మాజీ ఎంఎల్‌సి, జిల్లా కాంగ్రెస్‌నాయకులు పోట్ల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ పిసిసి సబ్యులు రాందాస్‌నాయక్ సోమవారం పర్యటించారు మండల పరిదిలోని సీతారాంపురంలో అభయ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో నిర్వహించిన నూతన శిలా ధ్వజ స్థంభ ప్రతిష్టకు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు అనంతరం మండల పరిధిలోని బాగ్యనగర్‌తండాకు చెందిన మాజీ ఎంపిటిసి బానోతు రాంచందర్‌నాయక్ కుమారుడు ప్రసాద్ లహరిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో సింగరేణి మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు మేదర టోనీ, సొసైటీ డైరక్టర్ హీరాలాల్, బీముడు, తాజుద్దీన్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్టలో పాల్గొన్న దయాకర్‌రెడ్డి



*కారేపల్లి, ప్రబాతవార్త, మే 22*

సింగరేణి మండలం సీతారాంపురంలో సోమవారం జరిగిన అభయ ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టలో పొంగులేటి వర్గీయులు తుంబూరు దయాకర్‌రెడ్డి హజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, ఎండి హనీఫ్, ఎస్‌కె సైదులు, మాలోతు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు ఖాదర్‌బాబా



సత్తుపల్లి, మే 22, ప్రభాతవార్త: జర్నలిస్టులకు దీర్ఘకాలింగా ఉన్నటువంటి ఇళ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం జిల్లాలోని

అన్ని నియోజవకవర్గాలు మరియు మండలాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి సమస్యను పరిష్కరించాలని ఇండియన్ జర్నలిస్టు యూనియన్,

(టియుడబ్ల్యూజే,ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె. ఖాదర్‌బాబా, జిల్లా కమిటీ సభ్యులు బివి. రామారావు, తడికమళ్ల దేవా లు డిమాండ్ చేశారు. ఒక్క ఖమ్మంలోనే కాకుండా జిల్లాలోన్ని అన్ని నియోజకవర్గాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారి కోర్కెలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల యొక్క ఇళ్ల స్థలాల సమస్య ఎంతో కాలంగా అపరిస్కృతంగా ఉందని, ఇళ్ల స్థలాల విషయంలో సీఎం కేసీఆర్ అనేక పర్యాయాల్లో హామీ ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చి కొన్ని సంవత్సరాలు గడస్తున్నప్పటికీ ఆ హామీలు ఇంకా నెరవేర్చలేదని, తెలంగాణ సాధన కోసం జర్నలిస్టులు ప్రత్యేక పాత్ర పోషించారని, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి పల్లకి మోసే బోయలుగా మిగిలారని ఖాదర్‌బాబాబ, రామారావు, దేవాలు ఆవేధన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు వేతనాలు ఇవ్వక, యాడ్స్ వేసుకొని కమిషన్‌లు తీసుకోమంటూ ఆదేశాలు జారీ చేస్తున్న నేపథ్యంలో జర్నలిస్టుల కుటుంబాలు కడు దారిద్ర్యం అ నుభవిస్తున్న సంఘటనలు పాలకులకు కనిపించకపోవడం విషాధకరమని వారు అన్నారు. చాలా మంది జర్నలిస్టులు ఇంకా అద్దె ఇళ్లలోక్ల నివాసముంటున్నారని, అద్దె చెల్లించలేక ఇబ్బంది పడుతున్న సమస్య ఇప్పటికైనా గమనించాలని వారు కోరారు. స్థలాల సమస్యపై ఈ నెలాఖరులోగా పరిష్కారం చూపకపోతే వచ్చేనెల నుంచి ఆందోళన చేయడం తప్పదని వారు హెచ్చరించారు.




## శ్రమ శక్తి అవార్డు గ్రహీత గణపనేనికి సన్మానం



సత్తుపల్లి, మే 22, ప్రభాతవార్త: సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనిలో విధులు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అనుబంధ బొగ్గుగని కార్మిక సంఘంనాయకులుగా పనిచేస్తున్న గణపనేని శ్రీనివాసరావు సేవలు గుర్తించి రాష్ట్ర కార్మికశాఖ శ్రమ శక్తి అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. మేడే సందర్భంగా ఇటీవల హైదరాబాదు రవీంధ్రభారతిలో కార్మిక శాఖ మంత్రి సీహెచ్. మల్లారెడ్డి చేతుల మీదుగా శ్రమ శక్తి అవార్డు మరియు ప్రసంశా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి. రజాఖ్ లు శ్రమ శక్తి అవార్డు అందుకున్న గణపనేని శ్రీనివాసరావున శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. సుధీర్ఘకాలంపాటు ప్రభుత్వ రంగంలో ఉద్యోగం చేస్తూ రాజకీయ అనుబంధ యూనియన్‌లో వివిధ హోదాలలో పనిచేస్తూ గణపనేని కార్మికులకు, అధికారులచే మంచి ఉద్యోగిగా పేరు తె చ్చుకొని శ్రమశక్తి అవార్డు పొందడం పట్ల ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మరియు ఎండి. రజాఖ్‌లు ఈ సందర్భంగా అభినందించారు. ఈకార్యక్రమంలో బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు బొంతు రమేష్‌బాబు, ఉపేంద్రచారి,క్రాంతి కుమార్, మురళీకృష్ణ, జోషఫ్, నాగ ప్రసాద్, అఖిల్ విక్రమ్, అజ్గరలీ, ఐవి.రెడ్డి, బాలాజీ, వెంకటేశ్వర్లు, కోటి, చంద్రశేఖర్ పలువురు నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కిష్టారం సమస్యలు పరిష్కరించండి

### ఎమ్మెల్యే సండ్రతో కలెక్టర్‌ని కలిసిన గ్రామస్థులు



సత్తుపల్లి, మే 22, ప్రభాతవార్త: సత్తుపల్లి మండలంలోని ఓపెన్‌కాస్టు డంపింగ్ యార్డు ప్రభావం మూలంగా కిష్టారం తిమ్మనచెరువు, పెద్ద చెరువులకు నీళ్లు రాక, ఈ చెరువు కింద ఉన్న 150 ఎకరాల భూమి బీడుపడి పోతుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, కిష్టారం ఎంపీటీసీ పాలకుర్తి సునిత రాజు, డిసిసిబి డైరెక్టర్ మోదుగు పుల్లారావు, ములకలపాటి విష్ణువర్ధన్‌రావు, కొడిమెల అప్పారావు, రావి నాగేశ్వరరావులు ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్‌ను సోమవారం కలిసి సమస్యను వివరించారు. అదే విధంగా ఓసీ బాంబ్ బ్లాస్టింగ్ వల్ల కిష్టారం హరిజనవాడ, బీసీ మరియు ఓసీ కాలనీల్లోని ఇళ్లు దెబ్బతింటున్నాయని కలెక్టర్‌కు వివరించారు. అదే విధంగా జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ గనులలోని బొగ్గును రైలు ద్వారా రవాణా చేయడానికి ఏర్పాటు చేసిన సైలో బంకర్ వద్ద బొగ్గు లోడింగ్ సమయంలోదుమ్ము, దూలి విపరీతంగా బయటకు వచ్చి గ్రామంలోని ఇల్ల మీద పడుతుందని, ఈ సమ్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. అదే విధంగా అంబేద్కర్ కాలనీ వాసులు స్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతూన్నరని, గతంలో ఫారెస్టు ప్రాంతంలో చనిపోయిన వారిని దహన సంస్కారాలు చేసేవారిమని, ఇప్పుడు బొగ్గు కోసం రైల్వే పట్టాలు ఏర్పాటు చేయడం వల్ల పట్టాలు దాటి వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని, స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కలెక్టర్ ద్వారా వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ సింగరేణి ఏరియా జీఎం జక్కం రమేష్, జేవీఆర్, కిష్టారం ఓసీల ప్రాజెక్టు అ ధికారులు వెంకటాచారి, ఎంవి. నర్సింహారావులకు ఈ సమ్యలను పరిష్కరించాలని కలెక్టర్ వారికి ఆదేశించారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో కిష్టారం గ్రామస్థులు తాళ్ల రమేష్, భిక్షపతి, తడికమళ్ల రామకృష్ణ, జువ్వాజు అప్పారావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు. చెరువు కట్ట మీదుగా గ్రామంలోని వెళ్లడానికి మెటల్ రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు వివరించారు.

## రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు సిద్ధం

సత్తుపల్లి, మే 22, ప్రభాతవార్త: వర్షాకాలంలో వ్యవసాయ సీజన్ పనులు ప్రారంభ దృష్ట్యా ప్రభుత్వం ముందుగానే రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగులు, పిల్లిపెసర పంపిణీ చేయడానికి సిద్ధం చేసింది. నియోజకవర్గంలో సత్తుపల్లి వేంసూరు మండలాలకు రూ. 2 కోట్ల 7 లక్షల 99 వేల విలువైన పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందించడానికి సిద్ధం చేసింది. సత్తుపల్లి మండలానికి 1250 క్వింటాల జీలుగులు, 15 క్వింటాల జనుములు, 6.50 క్వింటాల పిల్లిపెసర మొత్తం రూ. 1 కోటి 19 లక్షల 99 వేల విలువైన పచ్చిరొట్ట విత్తనాలు ప్రభుత్వం విడుదల చేయగా, వీటిలో రూ. 77 లక్షల 99 వేలు సబ్సిడీ పోను రూ. 42 లక్షలు చెల్లించి రైతులు తీసుకోవాల్సివుందని వ్యవసాయశాఖ అధికారి వై. శ్రీనివాసరావు తెలిపారు. వేంసూరు మండలానికి రూ. కోటి 54 లక్షల విలువైన 1900 క్వింటాల జీలుగులు సరఫరా కాగా, రూ. 94 లక్షలు సబ్సిడీ పోను రూ. 60 లక్షలు రైతులు చెల్లించాల్సి ఉందని వ్యవసాయశాఖ అధికారి రాంమ్మోహన్‌రావు తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు వాడటం వల్ల భూసారం పెరిగి పంటల అ ధిక దిగుబడికి ఈ పచ్చిరొట్ట విత్తనాలు ఎంతో మేలుచేకూరేలా చేస్తాయని ఈ పచ్చి రొట్ట విత్తనాలను రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకొచ్చి వారికి కావాల్సిన పచ్చిరొట్ట విత్తనాలను రైతులు తీసుకెళ్లవచ్చని ఏవోలు శ్రీనివాసరావు, రాంమ్మోహన్‌రావులు తెలిపారు.

# రేషన్ దుకాణాల నిర్వహణకు అనుమతులు అందించిన ఆర్డీఓ



కల్లూరు, మే 22, ప్రభాతవార్త: కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 47 రేషన్ దుకాణములు నిర్వహణకు అనుమతులు సోమవారం ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ అందజేశారు. డివిజన్ పరిధిలోని ఏన్కూరు 3, కల్లూరు 9, పెనుబల్లి 9, సత్తుపల్లి 12, తల్లాడ 7, వేంసూరు 7 చొప్పున మొత్తం 47 దుకాణాల నిర్వహణకు గత నెలలో పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు గాను ముఖాముఖిలో ఉత్తీర్ణులైన ఉత్తములకు ప్రతిభ కలిగిన వారికి నిర్వహణకు పత్రాలు అందజేసినట్లు ఆర్డీఓ తెలిపారు. సత్తుపల్లి మండలం సిద్దారం 1, ఏన్కూరు మండలంలో అరికాయలపాడు గ్రామంలో 1, వేంసూరు మండలం కందుకూరులో 1 చొప్పున మొత్తం మూడు దుకాణాలకు అర్హులు లేనందున అనుమతులు అందజేయలేదని ఆర్డిఓ తెలిపారు. ఎలాంటి అనుమానాలు, అభ్యంతరాలున్నట్లయితే తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. వీరు జూన్ నెల నుంచి ఆయా గ్రామాలలో ప్రభుత్వ ప్రజాపంపిణిలో బియ్యంను పేద ప్రజలకు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ పేద ప్రజలకు బియ్యం అందించటంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని, ప్రభుత్వ లక్ష్యం పేద ప్రజలకు బియ్యం నిజాయితీగా అందించడమే లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. అందరికీ దుకాణములు నిర్వహణకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 47 మంది నూతనంగా ఎంపికైన డీలర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూరు మండలాల నుంచి నూతనంగా ఎంపికైన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవో సభ్యత్వ నమోదు



తల్లాడ, మే 22, ప్రభాతవార్త: టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్, కార్యదర్శి సాగర్ ఆర్‌విఎస్ ఆదేశాల మేరకు సోమవారం తల్లాడ, కల్లూరు మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో కల్లూరు యూనిట్ అధ్యక్షులు వజీరుద్దీన్, పెద్ద పుల్లయ్య, షేక్ నాగుల్‌మీరా, ఆర్‌ఐ శ్రీనివాసచారి, ఏఈఓ ఫోరం అధ్యక్షులు, ఈసి మెంబర్ టి. రంగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రవీందర్‌ను సన్మానించిన కల్లూరు ఎంపిపి



కల్లూరు, మే 22, ప్రభాతవార్త: రాష్ట్ర మత్స్య, సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పిట్టల రవీందర్‌ను హైద్రాబాద్ రాష్ట్ర పశుభవన్‌లో సోమవారం ఎంపిపి బీరవల్లి రఘు కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట శాస్త్రవేత్త జి. ప్రభాకర్, రాష్ట్ర మత్స్య రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతను నిర్మించుకోవాలి....



**కామేపల్లి, మే 22 (ప్రభాతవార్త) :**
కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాయి లూసీ ఆధ్వర్యంలో గ్రామంలో మ్యాజిక్ సోక్ పిట్ (ఇంకుడు గుంత)లకు మార్కింగ్ సోమవారం వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో గొడుగు వెంకటసత్యనారాయణ, ఏపీవో అద్దంకి శ్రీరాణి, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి వెంకట్‌రెడ్డి సేవలు మరువలేనివి



**కామేపల్లి, మే 22 (ప్రభాతవార్త):**
కొత్త లింగాల క్రాస్ రోడ్డులో దివంగత నేత,ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. రాంరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మాట్లాడుతూ....జిల్లాలో అనేక పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి, స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హాయాంలో అనేక క్షేమ పథకాలు చేపట్టి ప్రతి పల్లెలో, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేశారని అన్నారు. లంబాడీ తండాలలో వారితో మమేకమై లంబాడా వెంకన్నగా పేరు పుచ్చుకున్నారని మంచికి మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు.ఈ ప్రాంతమే కాదు, జిల్లా, రాష్ట్రమంతా, ఒంగోలు గిత్తలు పెంచి పౌరుషాన్ని చాటారని గుర్తు చేశారు.ఈనాటికి వారు చేసిన సేవలు ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా ప్రతి వారి హృదయంలో నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, రెడబోతు గోపిరెడ్డి, రామ్‌రెడ్డి జగన్నాధ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మద్దినేని రమేష్‌బాబు చౌదరి, కిన్నెర నాగయ్య, దారావత్ బాలు, డాక్టర్ గుగులోతు రవి, బుచ్చయ్య, భూక్యా లాలు నాయక్, చల్ల మల్లయ్య, బానోతు బాబు, నల్లమోతు వెంకటనర్సయ్య, కోల వెంకటేశ్వర్లు, చామంతుల విశ్వనాధం, భూక్యా బాలు, వల్లభనేని అశోక్, మాలోతు బావుసింగ్, గాడెపల్లి సైదులు, ఆలోతు మోహన్, ఆలోతు శివ, శిలాసాగరపు నాగేశ్వరరావు, ఎరుకల రమేష్, పగిడిపల్లి ప్రభాకర్, బట్టు నాను, రాయల విజయ్,కమటం వెంకటేశ్వర్లు, లావుడ్యా వినోద్, కనకపుడి వీరస్వామి, బావుసింగ్, పండగ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## శరత్‌బాబు మృతికి కొత్తపల్లి సంతాపం

**కామేపల్లి, మే 22 (ప్రభాతవార్త) :**
సినీ నటుడు శరత్‌బాబు మృతి పట్ల వికాస వేదిక అధికార ప్రతినిధి, కామేపల్లి ఫార్మసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు సోమవారం సంతాపం తెలిపారు.అన్ని పాత్రల్లో మెప్పించిన విలక్షణ నటుడు శరత్‌బాబు అన్నారు.శరత్‌బాబు మరణం సినీ పరిశ్రమకు, అభిమానులకు తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కొత్తపల్లి పేర్కొన్నారు.

## సోమరాజు మృతి పట్ల కృష్ణారావు సంతాపం

ప్రముఖ సంగీత దర్శకుడు అలనాటి సంగీత దర్శకుడు టీవీ రాజు తనయుడు తోటకూర సోమరాజు మృతి పట్ల వికాస వేదిక అధికార ప్రతినిధి, కామేపల్లి ఫార్మసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు సోమవారం తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.రాజ్, కోటి జంట సంగీత దర్శకులలో ఒకరిగా ప్రసిద్దులని తెలిపారు.

## బీఆర్ఎస్‌కు సుందరం గుడ్ బై

బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం కారు పార్టీని వీడెందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.తమ అనుచరగణంతో అధికార పార్టీకి స్వస్తి పలికి మరో పార్టీలోకి తమ అనుచర గణంతో వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలోనే తమ అనుచరగణంతో సమాలోచనలు చేస్తున్నారు.దీంతో కామేపల్లి బిఆర్ఎస్‌కు గట్టి షాక్ తగలనుంది.

## 27న నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయండి



**నేలకొండపల్లి, మే 22 (ప్రభాతవార్త):**
ఈ నెల 27వ తేదీన ఖమ్మం నగరంలో జరుగనున్న నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయాలని బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్‌గౌడ్ పిలుపు నిచ్చారు. సోమవారం బోదులబండ గ్రామం నందు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతతో జరిగిన సమావేశంలో అనంతు ఉపేందర్‌గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలు ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి రూ.3016లు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ నిరుద్యోగ మార్చ్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ హాజరౌతారని ఆయన చెప్పారు. నిరుద్యోగ మార్చ్‌లో అధిక సంఖ్యలో నిరుద్యోగ యువకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి మైనార్టీమోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, బిజెపి నాయకులు సుదీర్‌కుమార్, మొక్క సత్యనారాయణ, బాలు, నరేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తమ్మినేని



**నేలకొండపల్లి, మే 22 (ప్రభాతవార్త):**
మూటాపురం గ్రామంకు చెందిన సిపిఎం నాయకుడు గుగులోత్ రామచంద్రం కుమారుడి వివాహ వేడుకలకు సోమవారం హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నూతన వధూవరులు సాహిత్, నవీనలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు బెల్లం లక్ష్మీ, పగిడికత్తుల నాగేశ్వరరావు, గుగులోత్ వీరునాయక్, ఇంటూరి అశోక్, రాసాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



**నేలకొండపల్లి, మే 22 (ప్రభాతవార్త):**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం కట్టుకాచారం గ్రామం నందు కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిడివో కే.జమలారెడ్డి, గ్రామ సర్పంచ్ కోటి అనిత ప్రారంభించారు. గ్రామంలో ఈనెల 26వ తేదీ వరకు జరుగనున్న కంటి వెలుగు వైద్య శిబిరంలో ప్రజలు అందరు కంటి పరీక్షలు చేయించుకుని కళ్ళఅద్దాలు పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, కంటి వెలుగు డాక్టర్ మణిబాబు, పిహెచ్ఎన్ చావ దుర్గ, ఎంపిహెచ్ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, పిఎంవో వీణ, వైద్య సిబ్బంది ఎంఎల్‌హెచ్‌పి ఉమామహేశ్వరీ, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**కురవి, మే22, ప్రభాతవార్త**
ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని రూరల్ సిఐ రమేష్ అన్నారు. సోమ వారం రైతు వేదిక లో విత్తన డీలర్ల సదస్సులో మాట్లాడుతూ.. రైతులకు కల్తీలేని విత్తనాలు అందించాలన్నారు.విక్రయించిన విత్తనాలకు బిల్లులు ఇవ్వాల న్నారు. విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవా లన్నారు. రైతులకు నకిలీవిత్తనాలువిక్రయిస్తేకఠినచర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు.




## నూతన రైల్వేలైన్ ప్రతిపాదనను విరమించుకోండి



**నేలకొండపల్లి, మే 22 (ప్రభాతవార్త):**
డోర్నకల్ టూ మిర్యాలగూడెం నూతన రైల్వే ప్రతిపాదనలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని నూతన రైల్వేలైన్ ప్రతిపాదనల వ్యతిరేక నేలకొండపల్లి మండల రైతాంగం కమిటీ నాయకులు డిమాండ్ చేసారు. సోమవారం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఏర్పాటు చేసిన గ్రీవెన్‌సెల్‌లో వారు వినతిపత్రం అందచేసారు. నూతన రైల్వేలైన్ ప్రతిపాదనల వలన తమ భూములు కోల్పోతామని వారు చెప్పారు. దీని వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతారని వారు ఆవేదన చెందారు. ఇప్పటికే నేషనల్ హైవే వలన హైటెన్షన్ విద్యుత్ స్థంబాల ఏర్పాటు వలన భూములు కోల్పోయిన తాము మరొక సారి నూతన రైల్వేలైన్ ఏర్పాటుకు భూములు ఇచ్చేందుకు సిద్దంగా లేమని వారు జిల్లా కలెక్టర్‌కు వివరించి చెప్పారు. దీనికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ నూతన రైల్వేలైన్ ప్రతిపాదనను వీలున్నంతవరకు ఆపేందుకు కృషి చేస్తానని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మోటమర్రి నుంచి జాన్పాడు మీదుగా మిర్యాలగూడెంకు నూతన రైల్వేలైన్ నిర్మించాలని రైతులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కమిటీ నాయకులు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టకోల సుధాకర్, గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లిక్కి వీరబాబు, గడిపూడి పద్మ, నేలకొండపల్లి మండల మాజీ రైతు కోఆర్డినేటర్ ఎడవల్లి సైదులు, గోగినేని వెంకట సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి



**నేలకొండపల్లి, మే 22 (ప్రభాతవార్త):**
అకాల వర్షం వలన పంటలు నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ డిమాండ్ చేసారు. సోమవారం చెరువుమాధారం గ్రామం నందు సిపిఎం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం పార్టీ నాయకుడు బిరెడ్డి యాకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ రెండు నెలల క్రితం కురిసిన అకాల వర్షం వలన దెబ్బతిన్న మొక్కజొన్న, వరి, మామిడి పంటలకు గాను ఎకరానికి రూ.10వేలు ఇస్తామని ముఖ్యమంత్రి కేసిఆర్ హామీ ఇచ్చినా నేటికి అమలు కాలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని ఆయన కోరారు. సిపిఎం కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, ముదిగొండ మండల సిపిఎం కార్యదర్శి బట్టు పురుషోత్తం, సిపిఎం మండల కమిటీ నాయకులు ఏరదేశి నర్సింహారావు, గ్రామ సిపిఎం నాయకులు షేక్.మహ్మద్, పాలకుర్తి బోదయ్య, నాగవెల్లి తిరుపయ్య, మజీద్, నవాబ్, ఏసు, వీరబాబు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలోనే జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పంపిణీ

**సంకల్పం నాది సహకారం కేసీఆర్‌ది**

**జర్నలిస్టులకు ప్రత్యేక కోటా కింద గృహలక్ష్మి పథకం**

**జర్నలిస్టుల ఆత్మీయ అభినందన సభలో మంత్రి పువ్వాడ**





**ఖమ్మం, మే 22, ప్రభాతవార్త:**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం 23 ఎకరాల స్థలాన్ని సాధించడంలో సంకల్పం మాత్రమే తనదని, సహకారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అని, త్వరలో జరిగే రాష్ట్ర దశాబ్ద ఉత్స వాలలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం జర్నలిస్టులకు 23 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో మంత్రి అజయ్ కుమార్‌కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు టిజేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం డిపిఆర్‌సి భవనంలో మంత్రి అజయ్ కుమార్‌కు ఆత్మీయ అభినందన సభను నిర్వహించారు. తొలుత ఖమ్మం మున్సిపల్ కార్యాలయం రోడ్డు వద్ద గజమాలతో జర్నలిస్టులు ఘనంగా మంత్రిని సత్కరించారు. అక్కడి నుంచి మంత్రి పువ్వాడను తోడ్కొని సభా స్థలానికి తీసుకెళ్లారు. అనంతరం జరిగిన సభలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ఈ క్రెడిట్ అంతా సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, తనకు సహకరించిన మంత్రి హరీశ్‌కు, జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు అందిస్తామని అన్నారు. సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ప్రత్యేక కోటా కింద గృహలక్ష్మి పథకాన్ని కూడా వర్తింపజేస్తానని, టిజెఎఫ్‌తో తనకు బీఆర్ఎస్ పార్టీకి పేగు బంధం ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన సందర్భంగా జూన్ 2 నుండి ఉత్స వాలు నిర్వహిస్తున్నామని 21 రోజుల పాటు సాగు ఈ శుభ దినాల్లోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇంట గెలిచి రచ్చగెలవమని సామెత ఉందని, ముందు తాను ఖమ్మం నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలను కేటాయించి ఆ తరువాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టులందరికీ సొంత ఇంటి స్థలాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను హైదరాబాదు వెళ్తున్నానని, రెండు మూడు రోజులో ఖమ్మం జర్నలిస్టులకు సంబంధించిన అధికారిక ప్రక్రియ జీవో కాపీలు తీసుకొని వస్తానని, వచ్చిన వెంటనే స్థలాన్ని అభివృద్ధి చేసి కార్యక్రమానికి శ్రీకారం చుడదామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, టియుడబ్ల్యూజే టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఐజేయు జాతీయ నాయకులు సాంబ శివరావు, జిల్లా ఉపా ధ్యక్షులు బొల్లం శ్రీని వాస్, సంతోష్, చక్రవర్తి, ప్రశాంత్‌రెడ్డి, టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా కార్యదర్శి రజనీ కాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అద్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ప్రధళాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టిజేఎఫ్ పట్ట ణ అధ్య క్షులు రాఘువ, కోటేశ్వ రరావు, విజేత, బిక్కి గోపి, సంతోష్, కుమార్, ఆర్‌కె. జీవన్‌రెడ్డి, నాగేశ్వ రరావు, మోహన్, ఉపేం దర్, లు పాల్గొన్నారు.









# ఫిర్యాదులను విచారణ జరిపి పరిష్కరించాలి



**-కమిషనర్ విష్ణు ఎస్.వారియర్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

బాధితుల ఫిర్యాదులను విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను అనుగుణంగా సమస్యను పరిష్కారించాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రీవేన్స్‌డే కార్యక్రమంలో సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. వివిధ ప్రాంతల నుండి వచ్చిన 22 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమి షనర్, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఫిర్యా దుల్లో అధికంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భర్య భర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యా దులను పరిశీ లించారు. ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసు కోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.














